జనం రిపోర్టర్
జ జనం
జన శ్రేయస్సే మా బాధ్యత

# జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 289, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -19 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేయుటకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948

## నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్ నియామకం.. రాష్ట్రపతి ఆమోదం



న్యూఢిల్లీ, : భారత నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్ (61) నియమితులయ్యారు. ఎన్నికల కమిషనర్ (ఈసీ)గా వివేక్ జోషిని ఎంపిక చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని త్రిసభ్య సెలక్షన్ కమిటీ ఖరారు చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ (ఈసీ) పదవిని చేపట్టబోయే వ్యక్తుల పేర్లను ఈ నోటిఫికేషన్లలో వెల్లడించారు.

2లో

## అది మహాకుంభ్ కాదు... మృత్యుకుంభ్
## మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు



2లో

ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో మహా కుంభమేళా
కుంభమేళా అంటే తనకు గౌరవం ఉందన్నమమతా బెనర్జీ
కానీ సామాన్యులు కుంభమేళాకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన
యూపీ సర్కారు వీఐపీలకు మాత్రమే ఏర్పాట్లు చేసిందని ఆగ్రహం

### ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి
## 20 రాష్ట్రాల సీఎంలు, రైతులు!




- ఢిల్లీ కొత్త సీఎం ప్రమాణ స్వీకారం
- సినీ, పారిశ్రామిక ప్రముఖులు, ఇతర దేశాల దౌత్యవేత్తలకు ఆహ్వానం
- హాజరు కానున్న బాబా రాందేవ్, స్వామి చిదానంద, బాబా భాగేశ్వర్ ధీరేంద్ర శాస్త్రి

# బాబు నోట సనాతనం...పవన్ కి పోటీగా ?
## చంద్రబాబు కూడా సనాతన ధర్మ పరిరక్షణ కోసం...

- సనాతనం అన్న పదం కూటమి పెద్ద ఏపీ సీఎం చంద్రబాబు నోట
- సనాతనం అన్న పదం గంభీరంగా ఉంది.
- అలా రైటిస్ట్ లెఫ్టిస్టు భావజాలం మధ్య మరో మారు ఇది ఒక డిబెట్ గా మారింది
- సనాతన ధర్మ పరిరక్షణలో అంతా కీలకమైన పాత్ర పోషించాలని ఆయన పిలుపు
- హిందూ సిక్కు, జైన బౌద్ధ మతాలు అన్నీ కలిసి సనాతన ధర్మాన్ని కాపాడాలని బాబు కోరారు




అమరావతి : సనాతనం అన్న పదం ఇపుడు ఏపీ రాజకీయాల్లో బాగా పాపులర్ అవుతోంది. ఈ పదాన్ని వాడినది గతంలో ఎంతో మంది ఉండొచ్చు కాక కానీ ఇటీవల కాలంలో వెండి తెర వేలుపు అశేష విశేష జనాభిమానం కలిగిన జనసేనాని ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ వాడారు. దాంతో అది ఎంతగానో పాపులర్ అయిపోయింది. అర్థం తెలియకున్నా చాలా మందికి అది నచ్చేస్తోంది. సనాతనం అన్న పదం గంభీరంగా ఉంది. ఇక సనాతన ధర్మం అంటూ కొద్ది నెలల క్రితం మిగతా..2లో

## బయ్యారంలో రాష్ట్ర ప్రభుత్వమే ఉక్కు ఫ్యాక్టరీ పెట్టవచ్చు కదా: రేవంత్ రెడ్డికి ఈటల రాజేందర్ సూచన




2లో

- ప్రజలకు ఉపాధి కల్పించాలనే ఆలోచన ఉంటే పరిశ్రమ పెట్టాలని సూచన
- కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు వచ్చాయన్న ఈటల రాజేందర్
- రాష్ట్రంలో బీసీల జనాభా ఎందుకు తగ్గిందో రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీత

## కిడ్నీ రాకెట్ నిందితుడు విదేశాలకు జంప్?




అమరావతి : సంచలనంగా మారిన కిడ్నీ రాకెట్ కేసులో ప్రధాననిందితుడు విదేశాలకు పారిపోయాడా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు పవన్ అలియాస్ లియోన్ ఉరఫ్ కిషోర్.. విదేశాలకు వెళ్లిపోయి ఉంటారని అనుమానిస్తున్నారు. మూడు వారాలుగా అతడి ఆచూకీ లభించకపోవటంతో అతను విదేశాలకు పరారై ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సరూర్ నగర్ పోలీసులు తాజాగా లుకౌట్ సర్క్యులర్ ను జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పేదలకు డబ్బులు ఆశ చూపించి.. కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేయించటంలో పవన్ కీలక సూత్రధారిగా పోలీసులు భావిస్తున్నారు.

## పులివెందుల ఉప ఎన్నిక..
## రఘురామకృష్ణరాజు, బీటెక్ రవిల మధ్య ఆసక్తికర సంభాషణ





వివరాలు 2లో..

- ప్రయాగ్ రాజ్ లో పుణ్యస్నానాల సందర్భంగా ఆసక్తికర సంభాషణ
- పులివెందులకు ఉప ఎన్నిక రావాలని మొక్కుకో అని రవికి చెప్పిన రఘురామ
- ఉప ఎన్నిక వస్తే పులివెందులకు మీరు ఇన్చార్జ్ గా రావాలన్న రవి

ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న కుంభమేళాకు పలువురు కూటమి నేతలు వెళ్లారు. అక్కడ పుణ్యస్నానాలు ఆచరిస్తున్న సమయంలో అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, పులివెందుల టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే బీటెక్ రవి మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. పులివెందులకు ఉప ఎన్నిక రావాలని బాగా మొక్కుకో అని రఘు రామ చెప్పగా... ఉప ఎన్నిక వస్తే మీరు ఇన్చార్జ్ గా రావాలని రఘురామను బీటెక్ రవి కోరారు.

## ఏపీ విషయంలో అలర్ట్ గా ఉండండి..
## టెలీమెట్రీ అమలుకు లేఖ రాయండి - సీఎం రేవంత్ ఆదేశాలు
## రాబోయే మూడు నెలలు అత్యంత కీలకం

- సాగునీటికి, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలి
- ఉల్లంఘనలకు పాల్పడితే వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని అధికారులకు సూచన
- రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలి
- రాష్ట్ర మంతటా అన్ని ప్రాంతాల్లో సాగు, తాగునీరు, విద్యుత్తు డిమాండ్
- ఏపీ ఏకపక్షంగా నీటిని తరలించే విషయంపై వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలి




హైదరాబాద్ : ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమన్నారు. నిర్ణీత వాటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా చూడాలని చెప్పారు. ఉల్లంఘనలకు పాల్పడితే వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని అధికారులకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి మిగతా..2లో

## తప్పుడు కేసు పెట్టి వంశీని అన్యాయంగా అరెస్ట్ చేశారు.. వైసీపీ అధినేత జగన్




- కక్ష సాధింపు చర్యకు అద్దం పట్టేలా వంశీ అరెస్టన్న జగన్
- గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి వ్యవహారంపై సత్యవర్ధన్ ఫిర్యాదు
- వంశీ తప్పులేదని న్యాయమూర్తి ముందు సత్యవర్ధన్ వాంగ్మూలం ఇచ్చాడన్న జగన్

## రేవంత్ రెడ్డి నిజాయితీ గల్ల మోసగాడు.. కేటీఆర్ సెటైర్లు



2లో

ఆమన్‌గల్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిజాయితీగల్ల మోసగాడు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. ఆమన్‌గల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన రైతు దీక్షలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ప్రపంచానికి అన్నం పెట్టే అన్నదాతకు కులం, మతం ఉండదు. అన్ని వర్గాల్లో రైతులు ఉంటరు. 70 లక్షల మంది రైతులను కేసీఆర్ కడుపులో పెట్టుకుని చూసుకున్నడు. ఎన్నికల్లో ఓట్ల కోసం మాట ఇవ్వకపోయినా.. 12 సీజన్లలో రూ. 73 వేల కోట్ల రైతుబంధు వేశాడు. రైతు చనిపోతే ఆ కుటుంబం ఆగం కావొద్దని చెప్పి.. తొలిసారి స్వతంత్ర భారతదేశ చరిత్రలో రూ. 5 లక్షల బీమా ప్రవేశపెట్టిన నాయకుడు కేసీఆర్. ఆడబిడ్డ లగ్గానికి లక్ష రూపాయాలు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద కానుకగా అందించారు. 200 ఉన్న పెన్షన్‌ను 2 వేలు చేసిండు. ఇవన్నీ చూసి జీర్ణించుకోలేక.. మిగతా..2లో

# కులగణన రీ సర్వే షురూ..
## కాంగ్రెస్ సర్కార్‌పై బీజేపీ, బీఆర్ఎస్ ఫైర్..

కులగణనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏకంగా బీసీ కమిషన్ రంగంలోకి దిగింది

- కులగణనలో పాల్గొనని 3లక్షల 56వేల మంది కోసం రెండోసారి సర్వేకు అవకాశం కల్పించింది
- సర్వేలో మొత్తం కోటి 15లక్షల కుటుంబాలకు గాను కోటి 12 లక్షల కుటుంబాలు సర్వేలో పాల్గొన్నాయి
- బీసీలకు రిజర్వేషన్ కల్పించాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- రెండోసారి కులగణన కూడా చిత్తశుద్ధితో చేయడం లేదంటున్నారు బీఆర్ఎస్ నేతలు



హైదరాబాద్ : తెలంగాణలో కులగణన తప్పుల తడక అంటూ విపక్షాలు, బీసీ , ఎస్సీ ఎస్టీ సంఘాల నుంచి విమర్శలు రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. తొలిరోజు రీసర్వేకు మంచి స్పందన వచ్చిందన్నారు అధికారులు. ఈనెల 28వరకు రీసర్వే కొనసాగుతుందని.. కులగణనలో వివరాలు నమోదు మిగతా..2లో

### ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకంపై రాహుల్ గాంధీ విమర్శలు




- సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా నియామకం సరికాదన్న రాహుల్ గాంధీ
- అర్ధరాత్రి సమయంలో నిర్ణయం తీసుకున్నారని విమర్శ
- సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారన్న రాహుల్ గాంధీ

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్ నియామకం.. రాష్ట్రపతి ఆమోదం

మొదటి పేజి తరువాయి

కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రాం మేఘ్వాల్ నేతృత్వంలోని సెర్చ్ కమిటీ ప్రతిపాదించిన ఐదుగురు అభ్యర్థుల జాబితాలో జ్ఞానేశ్ కుమార్‌ను ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా ఎంపిక చేశారు. దీంతో సెలక్షన్ కమిటీ ఖరారు చేసిన నూతన సీఈసీని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సిఫార్సు చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అనంతరం సోమవారం రాత్రి భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి 19న జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ ఈ పదవిలో 2029 జనవరి 26 దాకా కొనసాగుతారు. అలాగే ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్ స్థానంలో హరియాణా కేడర్ ఐఏఎస్ అధికారి అయిన డాక్టర్ వివేక్ జోషిని నియమించారు. కాగా ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించి 2023లో తీసుకొచ్చిన చట్టం ప్రకారం ఇవి తొలి ఎంపికలు కావడం విశేషం. ప్రస్తుత సీఈసీగా కొనసాగుతున్న రాజీవ్ కుమార్ పదవీకాలం (ఫిబ్రవరి 18) మంగళవారంతో ముగియనుంది. ఆయన తర్వాత సాధారణంగా ఎన్నికల కమిషనర్లలో సీనియర్‌ను సీఈసీగా నియమిస్తుంటారు. ఈసారి కూడా దానినే కొనసాగిస్తూ అత్యంత సీనియర్ అయిన జ్ఞానేశ్ కుమార్‌ను సీఈసీగా ఎంపిక చేశారు. జ్ఞానేశ కుమార్ కేరళ క్యాడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఈయన 2024 మార్చిలో ఎన్నికల కమిషనర్ (ఈసీ)గా నియమితులయ్యారు. కొత్త సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పర్యవేక్షణలోనే బిహార్, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. జ్ఞానేశ్ కుమార్ కేంద్ర హోంశాఖలో పని చేస్తున్న సమయంలో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లు రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు.

## అది మహాకుంభ్ కాదు... మృత్యుకుంభ్ మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, : ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో జరుగుతున్న ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనం మహా కుంభమేళాపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అది మహా కుంభ్ కాదు... మృత్యు కుంభ్ అని అభివర్ణించారు. కుంభమేళా అంటే తనకు గౌరవం ఉందని, పవిత్ర గంగమ్మ తల్లి అంటే తనకు పూజ్యభావం ఉందని తెలిపారు. కానీ యూపీలో జరుగుతున్న మహా కుంభమేళాకు వెళ్లి ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కేవలం వీఐపీల కోసమే ఏర్పాట్లు చేసిందని, సామాన్యులకు కనీస సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని మమతా విమర్శించారు. కుంభమేళాలో సంపన్నులు రూ.1 లక్ష ఖర్చు చేసి టెంట్లు సొంతం చేసుకుంటున్నారని, కానీ పేదవాళ్లు అంత ఖర్చు చేయగలరా? అని ప్రశ్నించారు. తొక్కిసలాట జరిగే అవకాశాలున్నాయని తెలిసినప్పుడు ఎలాంటి ఏర్పాట్లు చేశారు? అని యోగి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఓ ప్రణాళిక లేకుండా ఇంతటి భారీ కార్యక్రమం నిర్వహిస్తున్నారని మమతాబెనర్జీ ధ్వజమెత్తారు.

## ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి 20 రాష్ట్రాల సీఎంలు, రైతులు!

ఎల్లుండి ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార మహోత్సవానికి 20 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు, 50 మందికి పైగా సినీ, పారిశ్రామిక ప్రముఖులు, విదేశీ రాయబారులు, కేంద్ర మంత్రులు, బీజేపీ అగ్రనేతలు హాజరు కానున్నారు. ఇటీవల జరిగిన ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. దాదాపు 27 సంవత్సరాల తర్వాత దేశ రాజధానిలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరనుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ వేడుకకు పలువురు సినీ ప్రముఖులతో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్తలను కూడా ఆహ్వానించినట్లు సమాచారం. వీరే కాకుండా, ఢిల్లీకి చెందిన పలువురు రైతులు, మురికివాడల నివాసితులు, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను సైతం ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్, స్వామి చిదానంద, బాబా భాగేశ్వర్ ధీరేంద్ర శాస్త్రి హాజరు కానున్నారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.ఎల్లుండి సాయంత్రం 4.30 గంటలకు నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. అయితే, ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనేది ఇంకా ప్రకటించలేదు. మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేశ్ వర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రేపు బీజేపీ శాసనసభా పక్షం సమావేశమై, శాసనసభా పక్ష నేతను, మంత్రులను ఎన్నుకోనుంది.

## కిడ్నీ రాకెట్ నిందితుడు విదేశాలకు జంప్?

మొదటి పేజి తరువాయి

పేదల్ని కిడ్నీ ఇచ్చేలా ఒప్పించటం.. కిడ్నీ అవసరమైన వారిని గుర్తించటం.. ఆపరేషన్లు చేసేందుకు అవసరమైన వైద్యుల్ని ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించటం.. సరూర్ నగర్ లోని అలకానంద ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయించటం లాంటి అన్ని అంశాలకు ఇతడే కీలకసూత్రధారిగా భావిస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ కేసుకు సంబంధించి రెండు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. అందులో ఒకటి మధ్యవర్తిగా వ్యవహరించిన విశాఖకు చెందిన లక్ష్మణ్ ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇతడే హైదరాబాద్ కు చెందిన డాక్టర్ అవినాశ్ ను సంప్రదించి.. కిడ్నీ ఆపరేషన్లు చేసేలా ఒప్పించాడు. అనంతరం 2023 ఏప్రిల్ నుంచి 2024 జూన్ వరకు సైదాబాద్ లోని జనని ఆసుపత్రిలో నలభై వరకు ఆపరేషన్లు నిర్వహించారు. ఇదే సమయంలో డాక్టర్ అవినాశ్ కు పవన్ పరిచయమయ్యాడు. జనని ఆసుపత్రిని మూసేసిన తర్వాత అలకనంద ఆసుపత్రి ఎండీ సుమంత్ ను ఆపరేషన్లు చేసేలా డీల్ కుదిర్చాడు. ఇక్కడే ఇరవైకు పైగా ఆపరేషన్లు.. అరుణ ఆసుపత్రిలో నాలుగు.. మరో ఆసుపత్రిలో పదికి పైగా ఆపరేషన్లు చేయటం ద్వారా ఒక్క హైదరాబాద్ సిటీలోనే తొంభై వరకు ఆపరేషన్లు చేయించినట్లుగా గుర్తించారు. మొత్తంగా కిడ్నీరాకెట్ కేసు విచారణలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. విదేశాలకు పారిపోయినట్లుగా భావిస్తున్న పవన్ (లియోన్) ఆచూకీ లభిస్తే ఈ కేసులో పెద్ద బ్రేక్ త్రూ అయినట్లు అవుతుందని చెబుతున్నారు.

## తప్పుడు కేసు పెట్టి వంశీని అన్యాయంగా అరెస్ట్ చేశారు.. వైసీపీ అధినేత జగన్

అమరావతి : వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. తప్పుడు కేసులు పెట్టి వంశీని అన్యాయంగా అరెస్టు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు విజయవాడ సబ్ జైల్లో వల్లభనేని వంశీతో ములాఖత్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వంశీని అరెస్టు చేసిన తీరు రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలకు నిదర్శనమని చెప్పారు. నాడు గన్నవరంలోని టీడీపీ కార్యాలయంపై దాడి జరగగా... అందులో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారని జగన్ గుర్తుచేశారు. అదే సత్యవర్ధన్ న్యాయమూర్తి వద్ద వాంగ్మూలం ఇస్తూ.. వంశీ ఎలాంటి తప్పు చేయలేదని చెప్పారన్నారు. అయినప్పటికీ వంశీపై ప్రభుత్వం తప్పుడు కేసు పెట్టిందని ఆరోపించారు. టీడీపీ నేత పట్టాభితో నాటి గన్నవరం ఎమ్మెల్యే వంశీని అత్యంత దారుణంగా తిట్టించారని జగన్ ఆరోపించారు. అసభ్య పదజాలంతో తిడుతూ పట్టాభి రెచ్చగొట్టారని చెప్పారు. గన్నవరం వెళ్లి సవాళ్లు విసిరారని గుర్తుచేశారు. ఈ క్రమంలో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య ఘర్షణ జరిగిందని, టీడీపీ ఆఫీసుపై దాడికి కారణం పట్టాభి రెచ్చగొట్టడమేనని వివరించారు. పోలీసులు లాఠీచార్జి చేసి అందరినీ చెదరగొట్టారని వివరించారు. ఆ సమయంలో వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పటికీ పోలీసులు పక్షపాతం చూపించలేదని, రెండు వర్గాలపై కేసులు నమోదు చేశారని జగన్ తెలిపారు. అప్పట్లో చేసిన ఫిర్యాదులో వల్లభనేని వంశీ పేరులేదని గుర్తుచేశారు. ఎందుకంటే దాడి జరిగిన సమయంలో వంశీ అక్కడలేరని వివరించారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక వల్లభనేని వంశీని టార్గెట్ చేశారని జగన్ ఆరోపించారు. ఎలాగైనా వంశీని ఇరికించాలనే కుట్రతో టీడీపీ ఆఫీసుపై దాడి కేసును రీఓపెన్ చేసి, వంశీని 71వ నిందితుడిగా చేర్చారని తెలిపారు. వంశీ ఎట్టిపరిస్థితిలోనూ బెయిల్ పై బయటకు రాకుండా చూడాలనే ఉద్దేశంతోనే... గన్నవరం ఆఫీసును తగలబెట్టే ప్రయత్నం చేశారని వంశీపై కేసు పెట్టారని జగన్ విమర్శించారు. నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలనే ఉద్దేశంతో తప్పుడు కేసు పెట్టారని జగన్ మండిపడ్డారు.

## ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకంపై రాహుల్ గాంధీ విమర్శలు



న్యూఢిల్లీ : భారత ఎన్నికల సంఘం నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్ నియమితులయ్యారు. ఈ ఎంపికపై లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎన్నికపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా నియామకం సరికాదని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అర్ధరాత్రి సమయంలో నిర్ణయం తీసుకోవడం సరికాదని ఆయన అన్నారు. ఎన్నికల కమిషనర్ ఎంపికకు సంబంధించి కమిటీ సమావేశంలో అభ్యంతరాల నివేదికను మోదీ, అమిత్ షాలకు అందించామని రాసుకొచ్చారు. కార్యనిర్వాహక వ్యవస్థ జోక్యం లేని స్వతంత్ర ఎన్నికల కమిషన్‌లో అత్యంత ప్రాథమిక అంశం ఎన్నికల సంఘం కమిషనర్, ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎంపిక ప్రక్రియ అని తెలిపారు సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ అర్ధరాత్రి సమయంలో నూతన సీఈసీని ఎంపిక చేశారని విమర్శించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకంపై సుప్రీంకోర్టులో 48 గంటల్లో విచారణ జరగనుందని, ఈ క్రమంలో ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదని పేర్కొన్నారు.

## ఏపీ విషయంలో అలర్ట్ గా ఉండండి.. టెలిమెట్రీ అమలుకు లేఖ రాయండి - సీఎం రేవంత్ ఆదేశాలు

మొదటి పేజి తరువాయి



రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎండలు పెరిగిన కొద్దీ తలెత్తే గడ్డు పరిస్థితులను ముందస్తు అంచనా వేసుకొని పంటలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ అధికారులను అప్రమత్తం చేశారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, పంటలకు సాగునీటి విడుదలపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సీఎం సమీక్షించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీతో పాటు ప్రధాన ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలు, నీటి వినియోగం వివరాలను అడిగి తెలుసుకున్నారు. 3 నెలలు అత్యంత కీలకం – సీఎం రేవంత్‌ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, సాగునీటికి, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని చెప్పారు. రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, రాష్ట్ర మంతటా అన్ని ప్రాంతాల్లో సాగు, తాగునీరు, విద్యుత్తు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందన్నారు. వెంటనే సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి జిల్లాల వారిగా అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. నాగార్జునసాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టు పంటలు, నీటి విడుదలపై ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్లతో వెంటనే సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రాజెక్టులు, కాల్వలు, ఆయకట్టులో పంటలు, నీటి విడుదల తీరును కలెక్టర్లు స్వయంగా పరిశీలించాలని సూచించారు. నిర్ణీత ఎజెండాను ఖరారు చేసుకొని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. టెలిమెట్రీ విధానమే పరిష్కారం.. శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి కృష్ణా జలాలను వినియోగించుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. నిర్ణీత కోటా కంటే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ నీటిని తరలించకుండా అడ్డుకట్ట వేసేందుకు టెలిమెట్రీ విధానమే పరిష్కారమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. టెలిమెట్రీ విధానం అమలుకు అయ్యే ఖర్చులో సగం నిధులను చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం ముందుకు రావటం లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. టెలిమెట్రీ విధానం అమలుకు అవసరమైన నిధులన్నీ ముందుగా మన ప్రభుత్వమే చెల్లిస్తుందని, వెంటనే టెలిమెట్రీ అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాని ఆదేశించారు. నీటి వాటాల పంపిణీ, నీటి వాటాల వినియోగాన్ని లెక్కించే బాధ్యత కేంద్ర జల సంఘంపైనే ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. నిర్ణీత వాటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఏపీ ఏకపక్షంగా నీటిని తరలించే విషయంపై వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని అధికారులను ఆదేశించారు.

## బాబు నోట సనాతనం...పవన్ కి పోటీగా ?

మొదటి పేజి తరువాయి




తిరుపతి వీధులలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గట్టిగానే మాట్లాడారు. అంతే కాదు, సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఉండాలని డిమాండ్ కూడా చేశారు. ఆయన వారాహీ సభ డిక్లరేషన్ గా దానిని చేశారు. ఇక ఈ సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఒకటి ఉండాలని గతంలో సాధు సంతులు కోరినా అది పెద్దగా జన బాహుళ్యంలోకి వెళ్ళలేదు ఎప్పుడైతే పవన్ కళ్యాణ్ ఈ డిమాండ్ చేశారో అది జాతీయ స్థాయిలో చర్చనీయాంశం అయింది. అంతే కాదు అప్పట్లో నేషనల్ చానల్స్ లో బిగ్ డిబేట్ గా కూడా సాగింది. దానికి ఆధ్యాత్మికవేత్తలు సాధు పరివారం మఠాధిపతులు అంతా కూడా మద్దతు కూడా ఇచ్చారు. ఇటీవల కాలంలో మహా కుంభ మేళ కు వచ్చిన కేంద్ర హోం మంత్రిని కలసిన సాధు సంతులు అంతా సనాతన ధర్మ పరిరక్షణ బోర్డుకు జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలన్న డిమాండ్ చేసేదాకా వెళ్ళారు. దీనిని మూలం ఎంతో కొంత పవన్ కళ్యాణ్ అన్నా తప్పు లేదు. ఇక సనాతనం అన్న పదం రాజకీయంగా కూడా కీలకంగా మారుతోంది. ఎవరు సనాతని ఎవరు ఆధునిక జీవి అన్న చర్చను మేధావులు లెఫ్ట్ భావజాలం ఉన్న వారు లేవనెత్తుతూ వచ్చారు. అలా రైటిస్ట్ లెఫ్టిస్టు భావజాలం మధ్య మరో మారు ఇది ఒక డిబేట్ గా మారింది. ఈ విషయం అలా ఉంచితే పవన్ కి సనాతనవాదిగా అయితే దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చింది. అంతే కాదు. ఆయన భావజాలం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి సరిపోయేలా ఉందని వ్యాఖ్యానాలు వినిపించాయి. ఇటీవల పవన్ ఆధ్యాత్మిక యాత్రను చేపట్టడం ద్వారా సనాతన ధర్మం పట్ల తనకు ఉన్న భక్తిని మరోమారు చాటుకున్నారు. కట్ చేస్తే ఇపుడు అదే సనాతనం అన్న పదం కూటమి పెద్ద ఏపీ సీఎం చంద్రబాబు నోట కూడా వినిపిస్తోంది. ఇది ఆశ్చర్యకరమైనది గానే అంతా చూస్తున్నారు. చంద్రబాబు నిన్నా మొన్నటి నాయకుడు కాదు, దాదాపుగా అర్ధ శతాబ్దం రాజకీయ అనుభవం కలిగిన నాయకుడు. ఆయన ఇంతటి సుదీర్ఘమైన రాజకీయ ప్రస్థానంలో సనాతనం అన్న మాటను అయితే వాడినట్లుగా ఎవరికీ గుర్తు అయితే లేదు.కానీ చంద్రబాబు మొదటిసారి ఈ మాట వాడారు. అది కూడా అంతర్జాతీయ దేవాలయాల సదస్సులో. ఇంతకీ అక్కడ చంద్రబాబు ఏమన్నారూ అంటే సనాతన ధర్మ పరిరక్షణలో అంతా కీలకమైన పాత్ర పోషించాలని ఆయన పిలుపు ఇచ్చారు. హిందూ సిక్కు, జైన బౌద్ధ మతాలు అన్నీ కలసి సనాతన ధర్మాన్ని కాపాడాలని బాబు కోరారు. తిరుపతిలో జరిగిన ప్రపంచ దేవాలయాల సదస్సుకు బాబు ముఖ్య అతిధిగా హాజరై కీలక ఉపన్యాసం చేశారు. ఆయన దేవాలయాల ప్రాశస్త్యం గురించి కూడా గట్టిగా చాటారు దేశంలో ఉన్న దేవాలయాలు మన ఆస్తి మన అస్తిత్వం అని కూడా ఆయన గొప్పగా చెప్పారు. అంతే కాదు సనాతన ధర్మానికి అవి నిదర్శనం అని చెబుతూనే వాటికి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందని అన్నారు. బాబు ఈ విధంగా సనాతన ధర్మం గురించి బలంగా చెప్పడం మీదనే చర్చ సాగుతోంది. చంద్రబాబు నోట ఈ మాట రావడం కూడా చర్చనీయాంశం అవుతోంది. సనాతన ధర్మ పరిరక్షణ అంటూ పవన్ ఎలుగెత్తి చాటిన తరువాత ఆయనకు హిందూ సమాజంలో ఎనలేని గౌరవం దక్కుతోంది. పవన్ ని హిందూ జహిందూన బాంధవుడిగా చూసే వారు అధికమవుతున్నారు. దేశంలో హిందూత్వ కార్డుతో బీజేపీ ఎంతటి విజయాలు సాధ్యోందో అందరికీ తెలిసిందే. చంద్రబాబు కూడా సనాతన ధర్మ పరిరక్షణ కోసం మాట్లాడడం ద్వారా దేశంలో అతి పెద్ద సమూహంగా ఉన్న హిందూ సమాజంలో తన ప్రతిష్టను ఇంతకు ఇంతా పెంచుకోవాలని చూస్తున్నారా అన్న చర్చ అయితే సాగుతోంది. అదే సమయంలో కూటమి మిత్రుడు పవన్ తో పోటీ పడుతున్నారా అన్న డిస్కషన్ కూడా సాగుతోంది.

## కులగణన రీ సర్వే షురూ.. కాంగ్రెస్ సర్కార్‌పై బీజేపీ, బీఆర్ఎస్ ఫైర్..

మొదటి పేజి తరువాయి



చేసుకోనివారంతా ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. రెండోసారి సర్వేకోసం మూడంచెల విధానాన్ని అమలు చేస్తున్నారు అధికారులు. ఆన్ లైన్ తో పాటు ఆఫ్ లైన్ లోనూ వివరాలు సేకరిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుంది తెలిపారు. ఫోన్ చేసిన వారి ఇళ్లకి వెళ్లి ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేసుకుంటున్నారు. తొలి దశ కులగణనలో పాల్గొననివారు తమ ఆధార్, మొబైల్ నంబర్, అడ్రస్, పోస్టల్ పిన్‌కోడ్ లాంటి వివరాలను కాల్ సెంటర్‌కు అందజేస్తున్నారు. మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సెంటర్స్‌లో వివరాలు నమోదు చేసుకుంటున్నారు. ఆ డీటెయిల్స్ ఆధారంగా సర్వే అధికారులే వారి ఇళ్లకు వెళ్లి వివరాలను సేకరిస్తున్నారు. కులగణనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏకంగా బీసీ కమిషన్ రంగంలోకి దిగింది. ఛైర్మన్ నిరంజన్ సహా బీసీ కమిషన్ సభ్యులు.. రాపోలు జయప్రకాశ్, సురేందర్ కూడా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. బీసీ కమిషన్ ఛైర్మన్ చాంద్రాయణగుట్ట కుమ్మరివాడి బస్తీలో తిరిగారు. గతంలో సర్వేలో పాల్గొనని వారి ఇంటికెళ్లి.. కులగణనలో తమ పేర్లు నమోదు చేయించుకోవాలని అవగాహన కల్పించారు. గతంలో నిర్వహించిన సర్వేలో మొత్తం కోటి 15లక్షల కుటుంబాలకు గాను కోటి 12 లక్షల కుటుంబాలు సర్వేలో పాల్గొన్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్ఈలో వెల్లడించింది. కులగణనలో పాల్గనని 3లక్షల 56వేల మంది కోసం రెండోసారి సర్వేకు అవకాశం కల్పించింది. రాహుల్ గాంధీ కులము, మతము జాతి లేనివారంటూ వ్యాఖ్యానించారు. రాహుల్ తల్లి సోనియాగాంధీ క్రిస్టియన్ అని, రాహుల్ గాంధీ తాత ఫిరోజ్‌ఖాన్ గాంధీ.. రాజీవ్ గాంధీ తండ్రి ముస్లిం అయితే రాహుల్ గాంధీ కూడా ముస్లిం అవుతారన్నారు. కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి కామెంట్లకు సంజయ్ కౌంటర్ ఇస్తూ.. తెలంగాణ రాష్ట్రంలో కులం, మతం మీద చర్చ జరుగుతుండటం దురదృష్టకరమన్నారు. 1994లో మోదీ కులాన్ని బీసీగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. తండ్రి కులమే కొడుకుకు వస్తుందంటున్న కాంగ్రెస్ వాళ్లు సమాధానం చెప్పాలని.. నరేంద్ర మోదీ పక్కా ఇండియన్ అంటూ పేర్కొన్నారు. 10 శాతం ముస్లింలను బీసీలుగా మార్చారు. బీసీలకు ఇచ్చేది 32 శాతమే. 42 శాతం ఎలా అవుతుందన్నారు. లవ్ జిహాదీ, మత మార్పిడిలకు వ్యతిరేకంగా మహారాష్ట్ర తరహాలో తెలంగాణలోనూ చట్టం రావాలన్నారు. హిందూ బీసీలకు 42శాతం ఇస్తే కేంద్రం సహకరిస్తుందంటూ బండి సంజయ్ పేర్కొన్నారు. బీసీలకు రిజర్వేషన్ కల్పించాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. కాంగ్రెస్ చేసిన కులగణనను ఒక్క కులసంఘం కూడా ఆమోదించలేదని విమర్శించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండోసారి కులగణన కూడా చిత్తశుద్ధితో చేయడం లేదంటున్నారు బీఆర్ఎస్ నేతలు. బీసీలకు న్యాయం చేయాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి కనిపించడం లేదని ఆరోపించారు.. ఇక ఈ రీ సర్వేతోనైనా కులాల లెక్క తేలుతుందా? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తారా అని కులసంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

## రేవంత్ రెడ్డి నిజాయితీ గల్ల మోసగాడు.. కేటీఆర్ సెటైరు

మొదటి పేజి తరువాయి

నంగనాచి, దొంగ, మోసపు మాటలు చెప్పి అధికారంలోకి రావాలని అరచేతిలో స్వర్గం చూపించి గెలిచారు అని కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి నిజాయితీగల్ల మోసగాడు.. ప్రజలు మోస పోవాలని కోరుకుంటారు.. మోసగాళ్లను నమ్ముతరు.. అందుకే మోసం చేస్తున్నానని అన్నడు. ఇక తెలుగు భాషలో ఇన్ని తిట్లు ఉంటాయను కోలేదు.

కొందరు తిట్లను చూస్తే రోషం ఉన్నోడు అయితే పాడుబాడ్డ బావిలో దుంకి చనిపోతేడు. సిగ్గు లజ్జ లేని బతుకు కాబట్టి బతుకుతుండు రేవంత్ రెడ్డి. ఇన్ని తిట్లు తిన్న సీఎంను ఇప్పటి వరకు చూడలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. కులణగన పేరిట బీసీలను మోసం చేసిండు. 420 రోజుల్లో 430 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. మన పిల్లలు విదేశాలకు పోయి ఉన్నత చదువులు చదువుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణలో 1022 గుకులాలు స్థాపించి, ఒక్కో విద్యార్థి మీద లక్షా 20 వేలు ఖర్చు పెట్టారు. గురుకుల విద్యార్థులంతా ఐఐటీ, నీట్, ఐఐఎంలో పాసై పెద్ద చదువులు చదివారు. ఈ సన్నాసికి గురుకులాలను నడపడానికి వస్తలేదు. గురుకులాల్లో 56 మంది పిల్లలు చనిపోయారు. దీన్ని బట్టి కాంగ్రెస్ పాలన ఎంత నికృష్టంగా ఉందో తెలుస్తుంది అని కేటీఆర్ మండిపడ్డారు.

## బయ్యారంలో రాష్ట్ర ప్రభుత్వమే ఉక్కు ఫ్యాక్టరీ పెట్టవచ్చు కదా: రేవంత్ రెడ్డికి ఈటల రాజేందర్ సూచన

బయ్యారంలో రాష్ట్ర ప్రభుత్వమే ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయవచ్చు కదా అని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ప్రజలకు ఉపాధి కల్పించాలనే ఆలోచన ఉంటే రాష్ట్ర ప్రభుత్వమే అక్కడ పరిశ్రమను నెలకొల్పి ఉద్యోగాలు ఇవ్వవచ్చని సూచించారు.

హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు భారీగానే నిధులు కేటాయించామని వెల్లడించారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం రూ.6,300 కోట్లు మంజూరు చేసిందని ఆయన అన్నారు. కాజీపేటలో కోచ్ రైల్వే ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తోందని తెలిపారు. మేకిన్ ఇండియాకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు వేలాది కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కేంద్రం ఇంత చేస్తుంటే, బయ్యారంలో ప్రజలకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వమే చొరవ తీసుకోవచ్చు కదా అని ఆయన అన్నారు. రాష్ట్రాల వారీగా కులగణనకు తమ పార్టీ అనుకూలమని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీసీల జనాభా ఎందుకు తగ్గిందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు.

## పులివెందుల ఉప ఎన్నిక.. రఘురామకృష్ణరాజు, బీటెక్ రవిల మధ్య ఆసక్తికర సంభాషణ

మొదటి పేజి తరువాయి

ఉప ఎన్నిక వస్తే తప్పకుండా పులివెందులకు ఇన్చార్జ్ గా వస్తానని రఘురామ చెప్పారు. ప్రస్తుతం ఈ అంశం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గత ఎన్నికల్లో పులివెందులలో జగన్ చేతిలో బీటెక్ రవి ఓడిపోయారు. మరోవైపు, ఎవరైనా ఎమ్మెల్యే వరుసగా 60 రోజులు సభకు హాజరుకాకపోతే సదరు ఎమ్మెల్యేపై అనర్హత వేటు పడుతుంది.

జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ఇదే విధంగా గైర్హాజరు అయితే... ఆయనపై వేటు పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే రఘురామ, బీటెక్ రవి పులివెందుల ఉప ఎన్నిక గురించి సరదాగా సంభాషించుకున్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

బుధువారం - 19- ఫిబ్రవరి-2025

## పాఠశాలలో విద్యార్థులు దృష్టి లోపాలు రాకుండా

# చిన్నప్పటి నుండి పౌష్టిక హారం అందించాలి

### కలెక్టర్ జె.వెంకట మురళి



బాపట్ల జిల్లా :-(జనం రిపోర్టర్ ): పాఠశాలలో విద్యార్థులు దృష్టి లోపాలు రాకుండా చిన్నప్పటి నుండి పౌష్టిక హారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పురపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి అద్దాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు తప్పనిసరిగా ప్రతిరోజు గుడ్లు, ఆకుకూరలు తీసుకోవాలని ఆయన సూచించారు. రక్తహీనతను తగ్గించడానికి ఐరన్ మాత్రలను విద్యార్థులు తీసుకోవాలని ఆయన చెప్పారు. పాఠశాల విద్యార్థులు చదువు కునేటప్పుడు సరైన వెలుతురు ఉన్నచోట కూర్చుని చదువుకోవాలని అన్నారు. ప్రతిరోజు నిద్రలేచిన వెంటనే విద్యార్థులు కళ్ళు శుభ్రం చేసుకోవాలని ఆయన అన్నారు. దానితో పాటు కంటికి సంబంధించిన ఎక్సైజ్ లను కూడా విద్యార్థు లు తప్పకుండా చేయాలని ఆయన చెప్పారు. పాఠశాల విద్యార్థులు మొబైల్స్ చూడడం టీవీలు చూడడం తగ్గించుకొని ఆటలాడుకోవాలని ఆయన చెప్పారు. పిల్లలు చదువు కునేటప్పుడు తలనొప్పికి గురివ్వడం సక్రంగా చూడలేక పోవడం వంటి లక్షణాలను తల్లిదండ్రు లు వెంటనే గుర్తించి వారికి అవసరమైన కంటి వైద్య పరీక్షలు చేయించాలని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం 3వేల మంది విద్యార్థుకు కంటి అద్దాలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం 7 లక్షల50 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. పాఠశాల విద్యార్థులు ఈ కంటి అద్దాలను తీసుకొని చక్కగా చదువుకొని మంచి మార్కులను సాధించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాలు అమర్చి పుస్తకాన్ని చదివించి చూశారు. కంటి అద్దాలు తీసుకున్న తర్వాత విద్యార్థులకు చదువుకోవటం ఎట్లా ఉందని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. దానికి విద్యార్థులు స్పందిస్తూ అద్దాలు పెట్టుకున్న తర్వాత చక్కగా చదువు కుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, తహసిల్దార్ సలోమి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాజశ్రీ, విద్యార్థులు తదితరులు, పాల్గొన్నారు.

## 10వేల రూపాయలు ఆర్థిక ఆర్థిక సహాయం



తేదీ18.2.25 బాపట్ల, అగ్ని ప్రమాదంలో పూర్తిగా ఇల్లు కాలిపోయిన విద్యార్థిని వేమినేనివెంకట వసంతకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తక్షణమే 10వేల రూపాయలు ఆర్థిక ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మంగళవారం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. కంటి అద్దాల పంపిణీ కార్యక్రమంలో అద్దాలు తీసుకోవడానికి వచ్చిన వెంకట వసంతను జిల్లా కలెక్టర్ అమ్మా ఈరోజు స్కూలుకు యూనిఫామ్ వేసుకుని రాలేదు ఎందుకని అడిగారు వెంటనే విద్యార్థి బాపట్లలో అగ్నిప్రమాదంలో తమ ఇల్లు కాలిపోయిందని వేసుకోవడానికి యూనిఫామ్ లేదని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మనసు చలించిపోయి విద్యార్థిని వెంకట వసంతకు వారి కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ , బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్, రెడ్డి, తహసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలుకై ఈనెల 20 న చలో హైదరాబాద్



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (జనం రిపోర్టర్ ): నందిమల్ల లో వాల్ పోస్టర్ల ఆవిష్కరణ సిపిఐ ( ఎం.ఎల్ )న్యూ డెమోక్రసీ నాయకులు వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే వందరోజులలోఅమలు చేస్తామని ప్రకటించింది సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు వెంకటేష్ మాట్లాడుతూ తక్షణమే హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి14 నెలలైనా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. రైతు భరోసా 15000 ఎకరాకు, మహిళలకు మహాలక్ష్మి పథకం క్రింద ప్రతి మహిళకు నెలకు2500, వృద్ధాప్య పింఛన్ 4000, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు, కొత్తగా పెళ్లి అయిన వధూ,వరులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలు తో పాటు తులం బంగారం లాంటి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఈ హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ హామీల అమలు కొరకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమంకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నిరసన తెలిపి అధికార కాంగ్రెస్ పార్టీకి కళ్ళు తెరిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముని, లక్ష్మణ్, తిరుమలేష్, వెంకటన్న, రమేష్, మునెప్ప,శ్రీనుతదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి పీఠం పోస్టర్ ను ఆవిష్కరించిన

# ఎటపాక మండల అధికారులు





ఎటపాక ఫిబ్రవరి 18 (జనం రిపోర్టర్ ):గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం ఉష్ణ గుండాల సమీపంలో మార్చి 12 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ అష్టలక్ష్మి యాగం పోస్టర్ ను ఎటపాక మండల తాసిల్దార్ కారం సుబ్బారావు, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నప్ప రాజు, చేతుల మీదగా శ్రీ అష్టలక్ష్మి యాగం పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపకాచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ, మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం నిర్వహించే ఈ



బృహత్తరమైనటువంటి కార్యక్రమంలో పాల్గొని అష్టలక్ష్మి అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని మండల అధికారులకు ఇన్విటేషన్ను అందించి వారి చేతుల మీదగా పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. అంతేకాకుండా ఆడవాళ్ళ కోసం సుమంగళి యాగం, కుంకుమార్చన, పిల్లల కోసం, హయగ్రీవ యాగం, మరియు వారికి ప్రతిమలు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపకచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథ ఆచార్యులు స్వామీజీ, మరియు గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి నక్కా భాస్కరరావు , ( రిటైర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ ) తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# జాగురూకత తో ఓటు వేయాలి



బాపట్ల జిల్లా :-(జనం రిపోర్టర్ ): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లు అత్యంత జాగురూకత తో ఓటు చేయవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి జి. వెంకట మురళి చెప్పారు. ఓటర్లు ప్రథమ ప్రాధాన్యతా ఓటును నమోదు చేయనట్లయితే వారి ఓటు చెల్లుబాటు కాదు. మంగళవారం ఓటింగ్ విధానం పై ఎన్నికలనిఘావేదిక వారు ప్రచురించిన కరపత్రాలను ఆయన కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఓటును అంకెలలో కాకుండా, అక్షరాలలో నమోదు చేసినా కూడా ఆ ఓటు చెల్లుబాటు కాదని ఆయన వివరించారు. పోలింగ్ అధికారులు అందజేసే వైలెట్ కలర్ స్కెచ్ పెన్నును మాత్రమే అంకెలు వేయడానికి ఉపయోగించాలి. ఒకే అభ్యర్థికి ఎదురుగా 1 మరియు 2 లను కూడా నమోదు చేసేటట్లయితే అటువంటి ఓటు కూడా చెల్లుబాటు కాకుండా పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. ఆర్ వో, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి గంగాధర్ గౌడ్,ఎన్నికల నిఘా వేదిక జిల్లా కన్వీనర్ డాక్టర్ పి సి సాయిబాబు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు గెలిపించాలి



రేపల్లె , (జనం రిపోర్టర్ ): శాసనమండలిలో పట్టభద్రుల స్థానానికి రాజకీయాలకు అతీతంగా ప్రజాగొంతుకగా ఉన్న పిడిఎఫ్ అభ్యర్థి కేఎస్.లక్ష్మణరావు ని గెలిపించాలని...(అఖిల భారత ప్రజాతంత్ర మహిళసంఘం)ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి పిలుపులి... రేపల్లె పట్టణంలో పలు ప్రభుత్వ,ప్రవేటు ఆఫీసులు విద్యాసంస్థల్లో ప్రజాసంఘాలు కేఎస్ లక్ష్మణరావు ని గెలిపించాలని నిర్వహించిన ప్రచారంలో రేపల్లె పాల్గొన్న ఐద్వా రాష్ట్రకార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ శాసనమండలిలో పట్టభద్రుల,ఉపాధ్యాయుల కోసం పది స్థానాలు కేటాయిస్తే ఆ స్థానాల్లో వారికి ప్రాతినిధ్యం కాకుండా బలమైన కార్పొరేట్ వ్యక్తులు కూడా పోటీచేస్తున్నారని వారుఉద్యోగులు,ఉపాధ్యాయులు,కార్మికులునిరుద్యోగులు,రైతాంగం,పెన్షనర్ల హక్కులు కాపాడటానికి కాకుండా వారి రాజకీయ ఎజెండాను అమలు చేయటానికి మాత్రమే పూనుకుంటారు. కానీ దానికి భిన్నముగా శాసనమండలిలో (ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్) పిడిఎఫ్ పేరుతో గత 14సంవత్సరాలు కాలం నుండి రాష్ట్రంలో ప్రజలాగొంతికగా అనేక అంశాలు మీద శాసనమండలిలో మాట్లాడటం మరియు కార్మికులు, ఉద్యోగులు,నిరుద్యోగులు,రైతాంగ పోరాటాలలో నేరుగా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పాల్గొంటూ ప్రజల గొంతుకుగా నిలుస్తున్నారు.కావున ఉద్యోగులు,విద్యావేత్తలు,మేధావులు రైతాంగం ఇతర పట్టభద్రులు కేస్.లక్ష్మణరావు ను గెలిపించాలని కోరారు.విడిపోయిన ఆంధ్రరాష్ట్రంలో అభివృద్ధి కోసం వివిధ సలహాలు, సూచనలు ఇవ్వడంలో కీలకపాత్ర పోషించవలసిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు గెలవడం చారిత్రాత్మక అవసరమని రాష్ట్ర అభివృద్ధిలో విలువైన సూచనలు ఇవ్వటానికి అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాలు నాయకులు సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్,ఎస్ఎఫ్ఐ నాయకులు వై. నవీన్,పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ వై. కిషోర్,డివైఎఫ్ఐ,సిఐటియు నాయకులు బిఎల్ కే ప్రసాద్,కేవెంకట్,కే.ఆశీర్వాదం,కే. రమేష్, డి.ఆగస్టిన్,కేవీ.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు...

# జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం




రేపల్లె, (జనం రిపోర్టర్ ): .పూర్వ ప్రాథమిక విద్య వి ష య ా ల ె ప ై జరుగుతున్న జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్య కర్తలు వినియోగించుకోవాలని నిజాంపట్నం మండల విద్యాశాఖ అధికారి ఆర్ శోభా చంద్ అన్నారు. మంగళవారం నాడు నిజాంపట్నంలో జరిగిన జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమంలో ఆయన కోర్సు డైరెక్టర్లుగా వ్యవహరించారు ఈ సందర్భంగా జరిగిన శిక్షణా కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగనవాడి కార్యకర్తలకు 120 రోజుల సర్టిఫికెట్ కోర్స్ జరుగుతుందని దానిలో భాగంగా ఆరు రోజులు వృత్యంత్ర శిక్షణ జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో నిజాంపట్నం మండల విద్యాశాఖ అధికారి-2 శేషు గోపాలం, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శివన్నారాయణ పల్లపట్లఅంగన్వాడి ప్రాజెక్టు సిడిపిఓ అనసూయ, డిఆర్పీలుగా సిహెచ్ గణేష్ రావు, ఎం తులసీదాసు, ప్రసూన ,గౌరీ, జ్యోతిలక్ష్మి వ్యవహరించారు

## టాలెంట్ టెస్ట్ లో ప్రగతి విద్యార్థుల ప్రతిభ




రామడుగు, (జనం రిపోర్టర్ ): రామడుగు:ప్రజాక్రాంతి: రామడుగు మండలం గోపాలరావు పేట శ్రీ ప్రగతి పాఠశాల విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ ఫెడరేషన్(ఎస్ఆర్ఎఫ్) ఆధ్వర్యంలో డిసెంబర్లో టాలెంట్ టెస్టులు నిర్వహించగా అందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర ఎనిమిదవ ర్యాంకు సాధించిన శ్రీ ప్రగతి విద్యార్థి అమీర్ శెట్టి మను శ్రీ 8వ తరగతి అలాగే జిల్లా స్థాయిలో కూకట్ల ప్రమోద్ కుమార్ పదవ తరగతి అక్కినపల్లి తనుశ్రీ ఎనిమిదవ తరగతి వేముండ్ల హాసిని ఏడవ తరగతి వీరికి శనివారం హనుమకొండ కాకతీయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో అవార్డులు ప్రధానం చేయడం జరిగిందని శ్రీ ప్రగతి పాఠశాల యాజమాన్యం అన్నదానం రాధాకృష్ణ తెలిపారు. ఈ విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం అన్నదానం రాధాకృష్ణ ప్రిన్సిపాల్ మునిందర్ రెడ్డి మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయులు మంద తిరుపతి సహారా బాను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నిత్యావసర,

## వ్యక్తిగత వినియోగ వస్తువుల పంపిణీ



రామడుగు,(జనం రిపోర్టర్ ):రామడుగు మండలం వెలిచాల గ్రామ%శీ%లోని ప్రశాంతి నిలయంలో ఉన్న పిల్లలకు మ్యాక్స్ ఫౌండేషన్ సహకారంతో రైజింగ్ సన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహా రానికి సంబంధించిన,వ్యక్తిగత వినియోగ వస్తువులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రైజింగ్ సన్ యూత్ క్లబ్ అధ్యక్షులు, యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జుట్టు నూనె, హెయిర్ బ్రష్, సబ్బులు వంటి అవసరమైన వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మ్యాక్స్ ఫౌండేషన్ సంస్థ ఫౌండర్ మహేష్ కుమార్ మ్యాక్స్ మాట్లాడుతూ.."సామాజిక బాధ్యతగా పిల్లలకు 11వేల రూపాయల విలువ గల ఆరోగ్యకరమైన అల్పాహారం అందించడం, వారి వ్యక్తిగత పరిశుభ్రతకు అవసరమైన వస్తువులను అందించడం మా లక్ష్యం" అని తెలిపారు. తదనంతరం యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలకు స్థానిక వ్యక్తులు, దాతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరై పిల్లలకు సహాయంగా ముందుకు రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రైజింగ్ యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జేరిపోతుల మహేష్, సహాయ కార్యదర్శి గజ్జెల నవీన్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన జ్యోతి సుఖినో కార్యక్రమం ప్రారంభం



రేపల్లె , (జనం రిపోర్టర్ ): ఈనెల18 నుండి అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి 120 రోజుల శిక్షణ కార్యక్రమం లో భాగంగా మొదటి విడతగా మూడు రోజులపాటు అనగా ఈ రోజు నుండి 20 వ తారీఖు వరకు రేపల్లె మండలం నందు ఎంపీ హెచ్ ఆర్ ఎస్ 3 వ వార్డ్ నందు 45 మంది అంగన్వాడీ కార్యకర్తలకు, ఎస్ ఎస్ ఎస్ ఎం పి ఎల్ హెచ్ ఎస్ రేపల్లె నందు 45 మంది కార్యకర్తలకు, ఉల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు, రెండు బ్యాచ్ లలో 92 మంది అంగన్వాడీ కార్యకర్తలు ఈ శిక్షణ కార్యక్రమం కు హాజరు అయినారు. శిక్షణ కార్యక్రమం లో భాగంగా ఈ రోజు నేర్చుకున్న అంశాలు. అంగన్వాడీ లలో ఆట - ఆధారిత అభ్యసన - పిల్లల అభ్యసనలో తల్లితండ్రులు మరియు కమ్యూనిటీ భాగస్వామ్యం - సమ్మిళిత విద్యావిధానాలు మరియు అంగన్వాడీ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదలగు అంశాలు పాల్గొన్నవారు డిప్యూటీ డి ఇ ఓ - కె సురేష్ ఎం ఇ ఓ - కె రత్న శ్రీధర్ ప్రధానోపాధ్యాయులు పుల్లారావు , సిడిపిఓఎం సుచిత్ర - ఎస్జీటీలు,టి సురేష్ - పభాకర్ - శివ జ్యోతి - సూపెర్వైసర్

## శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వానము



రేపల్లె, (జనం రిపోర్టర్ ): స్థానిక ఉప్పూడి రోడ్ లో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వేంటేశ్వరస్వామి వారి దేవస్థానము లో ది.10-03-2025 ఫాల్గుణ శుద్ధ ఏకాదశి సోమవారం నుంచి ది.14-03-2025 ఫాల్గుణ పూర్ణిమ శుక్రవారం వరకు శ్రీవారికి బ్రహ్మోత్సవాలు జరుగును అని ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు మంగళవారం ఆయన మాట్లాడుతూ ..10-03-2025 సోమవారం ఉదయం శ్రీవారిని పెండ్లికుమారుని చేయుటసాయంత్రం - అంకురార్పణ , ధ్వజారోహణం .ది.11-03-2025 మంగళవారం ఉదయం - హనుమంత వాహనం,సాయంత్రం శేష వాహనం :ది.12-03-2025 బుధవారం :ఉదయం శ్రీవారి తిరు కళ్యాణంమధ్యాహ్నం అన్నదానం .సాయంత్రం గరుడ వాహనం :ది.13-03-2025 గురువారం :ఉదయం గజవాహనం:సాయంత్రం రథోత్సవం ది.14-03-2025 శుక్రవారం :ఉదయం చక్రస్నానం, మహాపూర్ణాహుతి సాయంత్రం ధ్వజావరోహణము, ద్వాదశ ప్రదక్షిణలు, పవళింపు సేవ ఇత్యాది కార్యక్రమములు జరుగును. కావున భక్తులు గమనించి, శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవములలో పాల్గొని, ఇతోధికముగా శ్రీవారిని సేవించి, తరించ గలరని తెలియజేశారు.

## కాపలా దారులను గాయపరిచి

## పందులను దొంగిలించిన దుండగులు



ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (జనం రిపోర్టర్ ): ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని పరమేశ్వర స్వామి చెరువు కట్ట పైన ఉన్న బ్రిడ్జి కింద ఉన్న పందులు కొట్టంలో నుంచి నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం అర్ధరాత్రి అక్కడ కాపలాగా పడుకున్న చెన్నయ్య, పరుశరాములు అనే ఇద్దరు అన్నదమ్ములను రాళ్లతో గాయపరిచి పై వారికి చెందిన సుమారు 30 పందులను నెంబర్ ప్లేట్ లేని ఒక బొలెరో వాహనంలో దొంగతనం చేసుకుని వెళ్లినట్లు ఎస్సై నరేందర్ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు చెరువు కట్ట వద్ద ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పూజారికి శటగోపం పెట్టిన నకిలీ విలేఖరి

### -విలేఖరులకు గోడు వెల్లపోసుకున్న పూజారి



శంకరపట్నం ఫిబ్రవరి 18:(జనం రిపోర్టర్ ): మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామానికి చెందిన పూజారి వైరాగ్యపు రాజమల్లయ్యకు 1 ఎకరం భూమి పట్టా చేస్తానని దీంతో పాటు ఎస్సారెస్పీ కింద పోయిన భూమికి పరిహారం రూ.96 లక్షల ఇప్పిస్తానని రూ. 31 లక్షల రూపాయలకు టోకరా వేసిన నకిలీ విలేఖరి ఉదంతం వెలుగు చూసింది . శంకరపట్నం మండలం కేశవపట్నంలో మంగళవారం బాధిత పూజారి వైరాజ్యపు రాజమల్లయ్య విలేకరులతో గూడు వేల్లపోసుకున్నాడు . శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన మాచర్ల రాజయ్య విలేకరునంటూ నమ్మబలికి తనకు ఉన్న ఏడెకరాల వ్యవసాయ భూమిలో 6 ఎకరాలు పట్టా కావడంతో మరో ఎకరం భూమిని నమోదు చేసేందుకు లక్ష రూపాయలు ఇవ్వాలని సూచించడంతో ఫోన్ పే ద్వారా లక్ష రూపాయలు ముట్ట చెప్పినట్లు బాధితుడు తెలిపారు. కాగా 1 ఎకరం పట్టా చేపించడంతో పాటు ఎస్సార్ఎస్పీ కాలువ కింద భూములు కోల్పోయిన రైతులకు పరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని మరికొంత డబ్బులు అప్పచెప్తే రూ.96 లక్షల రూపాయలు పరిహారం ఇప్పిస్తానని నమ్మబలకడంతో ఆశ కలిగిందన్నారు. దీంతో విడుతలవారీగా రాజయ్యకు రూ.31 లక్షల వరకు ఫోన్ పే, గూగుల్ పే ద్వార డబ్బులు అప్పజెప్పినప్పటికీ పరిహారం రాకపోవడంతో అనుమానంతో కరీంనగర్ కలెక్టరేట్ కి వెళ్లి వివరాలు తెలుసుకుంటే ప్రభుత్వం ఎవరికి కూడా పరిహారం ఇవ్వలేదని అధికారులు చెప్పడంతో మోసపోయామని గ్రహించినట్లు పూజారి ఆవేదన వ్యక్తం చేశారు . ఎకరం భూమి పట్టా చేయించక పోగా పరిహారం ఇప్పించకుండా పరిహారం వచ్చినట్లు రాజయ్య నఖిలి సర్టిఫికెట్ను అందించాడని పేర్కొన్నారు. రాజయ్య పై పోలీసులు అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తన వద్ద వసూలు చేసుకున్న రూ.31 లక్షల రూపాయలు రికవరీ చేసి ఇప్పించాలని వేడుకున్నారు.

## ప్రభుత్వం పేద కళాకారులను ఆదుకోవాలి..

### తెలంగాణ ఉద్యమ కళాకారిణి, నంది అవార్డు గ్రహీత కామెర పద్మకు ఘన సన్మానం...

### సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వహకులు దుర్గం ప్రమీల - నగేష్...



రామగుండం:(జనం రిపోర్టర్ ): రామగుండం: ఫిబ్రవరి 18. రాష్ట్ర ప్రభుత్వం పేద కళాకారులను ఆదుకోవాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ లు కోరారు. ఈ మేరకు మంగళవారం సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో తెలంగాణ ఉద్యమ కళాకారిణి, నంది అవార్డు గ్రహీత జనగామ కు చెందిన కామెర పద్మకు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని అవార్డు గ్రహీతను శాలువాతో ఘనంగా సన్మానించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్



జీవిత చరిత్ర పుస్తకాన్ని బహూకరించారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. కామెర పద్మ ప్రతిభను గుర్తించి,ఇటీవల ఆదర్శ సేవా సంస్థ వారు నంది అవార్డును ప్రధానం చేయడం అభినందనీయమన్నారు. పాటకు ఉన్న శక్తి ఎంతో గొప్పదని, అలాంటి గొప్ప కళాకారిని మన ఫౌండేషన్ సభ్యురాలుగా ఉండడం గర్వకారణం అన్నారు. కామెర పద్మ తెలంగాణ ఉద్యమంలో తన ఆట పాటలతో తెలంగాణ రాష్ట్ర సాధన కు తన వంతు పాత్ర పోషించిందని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి పేద కళాకారులను గుర్తించి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వాలు పాలకులు స్వచ్ఛంద సంస్థలు కలలను కళాకారులను ప్రోత్సహించాలన్నారు. సమతా సైనిక్ దళ్, సమతా ఫౌండేషన్ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అవార్డు గ్రహీత కామెర పద్మ మాట్లాడుతూ.. నా ప్రతిభను గుర్తించి అవార్డులు ప్రదానం చేసిన తెలంగాణ భాష సాంస్కృతిక సంస్థ వారికి, ఆదర్శ సేవా సంస్థ వారికి, నన్ను ఆదరించి ఇంత గొప్ప సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించిన సమతా ఫౌండేషన్ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నానన్నారు. శక్తివంచన మేరకు సమాజ సేవలో ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా నాయకులు దుర్గం విశ్వనాథ్. కుమ్మరి యువరాజ్, ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులు ముడి మడుగుల సురేష్. చీమల ఆనంద్. చందనగిరి శివప్రసాద్. జుమ్మిడి శాంతి కుమార్. రామగుండం కార్పొరేషన్ నేతకాని సంఘం నాయకులు కుమ్మరి మల్లేష్ , గుమాస కిరణ్, రామగుండం మూడవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు నాసా సునీత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి....

ఫిబ్రవరి 20న. చలో హైదరాబాద్, మహా ధర్నా ను జయప్రదం చేయండి.....

చిలుక శంకర్. సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు...



రామగుండం:(జనం రిపోర్టర్ ): రామగుండం:ఫిబ్రవరి 18.మంగళ వారం ఎన్టిపిసి లో సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్, మహా ధర్నా ను విజయవంతం చేయాలని కోరుతూ, పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఎన్నికల ముందు కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం ప్రజలకు కార్మికుల కు ఇచ్చిన 420 వాగ్దానాలను, 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఫిబ్రవరి 20న. హైదరాబాదులో నిర్వహించే భారీ ప్రదర్శన, మహా ధర్నా కు భారీ ఎత్తున ప్రజలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు చిలుక శంకర్ పిలుపునిచ్చారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..**

ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పేదలందరికీ పక్కా గృహాలు,వ్వాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, వైద్య సమస్య పరిష్కరించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం-ఎల్ న్యూడెమోక్రసీ, ఐఎఫ్టీయు నాయకులు పి. స్వామి, ఆర్ రాయమల్లు, ఓదెమ్మ, కనకమ్మ, కే పద్మ, ఏ. రజిత, రామ లక్ష్మి, ఎస్ లత, బి.ప్రమీల, బి శ్రీజ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎడ్యుకేషన్ అధికారిగా కే సురేష్



రేపల్లె , (జనం రిపోర్టర్ ): బాపట్ల డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసరుగా భాద్యతలు స్వీకరించిన కె. సురేష్ మంగళవారం బాపట్ల డిఇఓ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు . రేపల్లె మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తూ ప్రజల మన్నులను పొందిన సురేష్ పదోన్నతిపై బాపట్ల డివిజన్ డీఈవోగా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని మండల ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేశారు పదోన్నతిపై బాపట్ల వెళ్ళిన కే సురేష్ కు రేపల్లె ఉపాధ్యాయ సంఘాలు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాముఅనితెలియజేసారు

## బాలికలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

బాపట్ల టౌన్ సీఐ రాంబాబు





బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ): బాపట్ల జిల్లా ఎస్పీ తుషారి దూడి ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు నేతృత్వంలో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాల లో యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ రాంబాబు మాట్లాడుతూ..విద్యార్థిని లకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మరియు ర్యాగింగ్ పై పూర్తి అవగాహన కలిగివుండాలని అన్నారు అదేవిదంగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి బాలికలకు పూర్తి అవగాహన కలిగించారు. మార్చిలో పదోవ తరగతి, ఇంటర్ వారికి పరీక్షలు ఉన్నందున ప్రతి ఒక్కరు బాగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ ఎస్సై చంద్రవతి,కళాశాల ప్రిన్సిపాల్ భవాని దేవి, లెక్చరర్ విజయలక్ష్మి, లాయల్ శిరీష, కౌన్సిలర్ బేబీ, సుకన్య, చైల్డ్ ప్రొడక్షన్ ఆఫీసర్ రేణుక, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు ప్రచారంప్రారంభించిన కూటమి నాయకులు



కుక్కునూరు :(జనం రిపోర్టర్ ): పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆదేశానుసారం కుక్కునూరు మండల కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఉభయగోదావరి జిల్లాల ఉమ్మడి అభ్యర్థి శ్రీ పేరా బత్తుల రాజశేఖర్ అభ్యర్థిత్వాన్ని ఎమ్మెల్సీ ఓటర్లకు తెలియజేయడం జరిగింది. ముందుగా కూటమి నాయకులు కుక్కునూరు మండలం ,దాచారం పంచాయతీ పరిధిలోని బెస్తగూడెం, నెమలిపేట, రాయకుంట గ్రామాలలో ఉన్న ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి గురించి తెలియజేయడం జరిగింది. అనంతరం కుక్కునూరులోని ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్నటువంటి ఎమ్మెల్సీ ఓటర్లతో అవగాహన కల్పించి, విద్యావంతులు నిరుద్యోగ సమస్యను విధాన సభలో గళమెత్తి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తారని అదేవిధంగా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూస్తామని కూటమి నాయకులు తెలియచేయడం జరిగింది. స్థానిక ప్రైవేట్ పాఠశాలలో ఎమ్మెల్సీ ఓటర్లను ఉద్దేశించి జనసేన పార్టీ మండల అధ్యక్షులు యుగంధర్ మాట్లాడుతూ గత ఏడు నెలలలో చేసిన అభివృద్ధిని చూసి ప్రస్తుతం జరుగుతున్నటువంటి ప్రభుత్వ విధానాన్ని చూసి కూటమి అభ్యర్థి కే మొదటి ప్రాధాన్యత ఓటును వేసి రాజశేఖర్ ని గెలిపించాలని కోరారు,ఈ కార్యక్రమంలో జనసేన కుక్కునూరు మండల అధ్యక్షులు యుగంధర్ , మోదుంపురపు వెంకన్న, టీడీపీ నాయకులు పిచ్చుక, రాజు మొదలైన వారు పాల్గొన్నారు.

## నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆశ్రమానికి హెూప్స్ ఫౌండేషన్ సభ్యురాలు శ్రీమతి సుబ్బలక్ష్మి గారి చేయూత



ఫిబ్రవరి 18 పొదిలి (జనం రిపోర్టర్ ): ఓవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో దివ్యాంగుల మరియు వృద్ధా శ్రమం ప్రారంభం జరిగింది ఈ ఆశ్రమం కొత్తగా స్థాపించారు కనుక ఆశ్రమం లో నివసిస్తున్న వారికి మా వంతు సహాయం చేస్తామని శ్రీమతి సుబ్బలక్ష్మి గారు ముందుకు వచ్చారు. సుబ్బలక్ష్మి గారు హైదరాబాదు వాస్తవ్యులు హెూప్ ఫౌండేషన్ సభ్యురాలు వీరు హెూప్స్ ఫౌండేషన్ వారికి అవసరమైన వస్తువులు మరియు బట్టలు దుప్పట్లు ఎవరైనా అత్యవసరమైన వారికి పంపిణీ చేయమని ఇవ్వడం జరిగింది సుబ్బలక్ష్మి గారి సహకారాన్ని హెూప్స్ ఫౌండేషన్ అడ్మిన్లు నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి వారికి అందజేయడం జరిగింది . దివ్యాంగుల మరియు వృద్ధాశ్రమం స్థాపించినప్పుడు అవసరమైన నిత్యం అవసరమైన సబ్బులు మరియు షాంపూలు మాత్రమే కాకుండా వృద్ధులు కింద కూర్చోలేక ఇబ్బంది పడుతున్నారని తెలిసి కుర్చీలు, డైనింగ్ టేబుల్, గ్లాసులు, దుప్పట్లు పంపిణీ చేసినందుకు ఆశ్రమంలో ఉన్న వృద్ధులు హెూప్స్ ఫౌండేషన్ సుబ్బలక్ష్మి గారికి మరియు హెూప్స్ ఫౌండేషన్ సభ్యులకు ప్రతి ఒక్క సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు, రాధా, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గులియన్ బారి సిండ్రోం ఒక అరుదైన తీవ్రమైన నాడి సంబంధిత వ్యాధి

బాపట్ల జిల్లా :-(జనం రిపోర్టర్ ): గులియన్ బారి సిండ్రోం ఒక అరుదైన తీవ్రమైన నాడి సంబంధిత వ్యాధి మన శరీరంలో రోగనిరోధక వ్యవస్థ నరాల ను దాడి చేయడం వల్ల సంభవిస్తుంది దీని కారణంగా కాళ్లు చేతులు బలహీన పడటం చలనం తగ్గిపోవడం కొన్నిసార్లు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కలుగుతాయి .ఇది కొన్ని బాక్టీరియల్ వైరస్ ద్వారా సంక్రమిస్తుంది. కలుషితమైన ఆహారం మరియు నీరు త్రాగడం వలన వచ్చేఅవకాశం ఉంది

లక్షణాలు

1. చేతులలో కాళ్లలో నిస్సత్వ కాళ్ల నుండి చేతులకు తిమ్మిర్లు వ్యాపించడం.
2. తీవ్రమైన నరాల నొప్పి
3. నిలబడడం నడవడం కష్టంగా ఉండటం చికిత్స

1. ప్లాస్మా ఎక్స్చేంజ్ థెరపీ
2. ఇమ్యునో గ్లోబిన్ థెరపీ వంటి పద్ధతులు ఉపయోగిస్తారు3. ప్రాథమిక దశలోనే గుర్తిస్తే దీని ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు

తీసుకో తీసుకోవలసిన జాగ్రత్తలు

1. మొదటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య పరీక్ష చేయించుకోవాలి.
2 . చేతులు శుభ్రంగా కడుక్కోవాలి
3. పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలి
4. కాచి చల్లార్చిన నీరు ద్వారా నివారించవచ్చు

పైన తెలిపిన లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించవలసినదిగా తెలియజేయడమైనది

(జనం రిపోర్టర్ ): - బాపట్ల జిల్లా గులియన్ బ్యారి



సిండ్రోమ్ వ్యాధి నివారణ చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులకు తెలిపారు. గులియన్ బ్యారి సిండ్రోమ్ వ్యాధి వ్యాప్తిపై మంగవారం అధికారులతో స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రాణాంతకమైన గులియన్ బ్యారి సిండ్రోమ్ వ్యాధికి జిల్లా వాసులు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలుషితమైన తాగునీరు, కలుషితమైన ఆహార పదార్థాలు తీసుకోవడంతోనే వ్యాధి వస్తుందని చెప్పారు. వ్యాధి లక్షణాలు గుర్తించడంపై అవగాహన కల్పించాలన్నారు. వ్యాధి సోకినట్లైతే మూడు రోజులపాటు తగ్గకుండా జ్వరం వస్తుందని, తీవ్రమైన నీరసం, డయేరియా, పక్షవాతం, నరాలు సచ్చుపడటం,కాళ్ళ వేళ్ల దగ్గర నుంచి స్పర్శ క్రమేపి కోల్పోవడం వంటివి సంభవిస్తాయన్నారు. లక్షణాలు కనపడిన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. బ్యాక్టీరియా సోకిన వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ప్రత్యేక వైద్యం అందిస్తుందని కలెక్టర్ చెప్పారు. గుంటూరు జి జి హెచ్ లో ప్రత్యేక కేంద్రం, ప్రకాశం జిల్లా ఒంగోలు రిమ్స్ లో ప్రత్యేక కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య కార్డు పై మంగళగిరిలోని నిమ్స్, ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుటకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో సరఫరా చేసే తాగునీటిని మరింతగా శుభ్రపరచాలని అధికారులను ఆయన ఆదేశించారు. కలుషితమైన తాగునీరు, ఆహార పదార్థాలు తీసుకోరాదని సూచించారు. బాగా కాచి, వడకట్టి, చల్లార్చిన నీటినే తాగాలని గ్రామాల్లో బీటా టామ్ టామ్, మైక్ లు, మీడియా ద్వారా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చెరువులలో తాగునీరు కలుషితం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. చెరువుల దగ్గర నుండి త్రాగు నీటిని ప్యూరిఫైయర్ చేసే ప్రదేశం వరకు నీటిని తరలించే కాలువలలో మృత కలేబరాలు, మురుగునీరు కలవకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాటర్ ట్యాంకులను పూర్తిగా ఎండబెట్టి వాటిని క్లోరినేషన్ చేసిన తర్వాత నీటిని నింపాలని అధికారులకు ఆయన సూచించారు. చెరువుల దగ్గర పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఎస్ ఈ రూరల్ వాటర్ సప్లై అనంతరాజు, బాపట్ల, చీరాల,అద్దంకి, రేపల్లె మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

## బాపట్ల పట్టణంలో ఉప్పరపాలెం గేట్ సమీపంలో ఉన్న సఖి వన్ స్టాప్ సెంటర్ సందర్శించిన జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్

అతివలకు అండగా సఖి వన్ స్టాప్ సెంటర్

బాధిత మహిళలు "సఖి వన్ స్టాప్ సెంటర్" సహాయం పొందేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 181

బాధిత మహిళల రక్షణ కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం

పోలీసు, వైద్య, న్యాయ, మహిళా శిశు సంక్షేమ విభాగాల అధికారులు, సిబ్బందిని "సఖి వన్ స్టాప్ సెంటర్" లో నియమించడం జరిగింది

జిల్లా ఎస్పీ తుషార్ దూడి

బాపట్ల జిల్లా :-(జనం రిపోర్టర్ ): అతివలకు అండగా "సఖి వన్ స్టాప్ సెంటర్" ఉంటుందని జిల్లా ఎస్పీ తుషార్ దూడి తెలిపారు. బాపట్ల పట్టణంలో ఉప్పరపాలెం గేట్ సమీపంలో ఉన్న సఖి వన్ స్టాప్ సెంటర్ ను జిల్లా ఎస్పీ సోమవారం సందర్శించారు. లైంగిక వేధింపులు, గృహ హింస, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, అక్రమ సంబంధాలు, ఈవ్ టీజింగ్, బెదిరింపులు, మహిళల అక్రమ రవాణా, సోషల్ వెబ్సైట్ల ద్వారా జరిపే నేరాలు, మాదకద్రవ్యాలకు లోనై హింసించడం, ఇంటి నుంచి గెంటేయడం, పనిచేసే ప్రదేశంలో మహిళలపై వేధింపులు, తల్లిదండ్రుల నిర్లక్ష్యం తదితర ఫిర్యాదులపై మహిళలు నిర్భయంగా 181కు కాల్ చెయ్యవచ్చునని ఎస్పీ తెలిపారు. ఫిర్యాదు తీవ్రతను బట్టి సఖి కేంద్రంలో సోషల్ కౌన్సెలర్, లీగల్ కౌన్సెలర్లు కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అవసరం అయితే పోలీసుల సహాయం కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. అతివల సమస్యల సత్వర పరిష్కారానికి, రక్షణ కల్పించేందుకు 2024 సెప్టెంబర్ నెలలో బాపట్ల పట్టణంలో ఉప్పరపాలెం గేట్ సమీపంలో "సఖి వన్ స్టాప్ సెంటర్" ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఇందులో పోలీసు, వైద్య, న్యాయ, మహిళా శిశు సంక్షేమ విభాగాలకు చెందిన సిబ్బంది ఉంటారన్నారు. మహిళలకు ఎటువంటి సహాయం కావాలన్నా సంప్రదించవచ్చునన్నారు. మహిళల ఒంటరిగా ఉండి ఆశ్రయం కావలసి వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 181కు కాల్ చేసి సంప్రదిస్తే తక్షణం "సఖి వన్ స్టాప్ సెంటర్" లో ఆశ్రయం కల్పిస్తారన్నారు. గరిష్టంగా 5 రోజుల వరకు ఆశ్రయం కల్పించడం జరుగుతుందన్నారు. బాపట్ల జిల్లాలో "సఖి వన్ స్టాప్ సెంటర్" ఏర్పాటు చేసినప్పటి నుండి ఇప్పటివరకు 32 కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు లోపు, పైబడిన వారు ఎవరైనా సంప్రదించవచ్చునన్నారు. వారికి ఐదు రోజులు పాటు ఆశ్రయం కల్పించడంతోపాటు భోజనం ఇతర వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. సహాయం కొరకు వచ్చిన బాధిత మహిళలు ఉండేందు ఏర్పాటు చేసిన గదులు, వంటగది, కౌన్సిలింగ్ రూమ్, మెడికల్ చెకప్ రూమ్, స్టాఫ్ రూమ్ లను ఎస్పీ తనిఖీ చేసినారు. రికార్డు లను పరిశీలించి సిబ్బంది నిర్వహిస్తున్న విధులను గురించి అడిగి తెలుసుకున్నారు. సహాయం కోసం వచ్చిన బాధిత మహిళల సమస్యలు పరిష్కరిస్తున్న విధానం గురించి సిబ్బందిని ప్రశ్నించారు. "సఖి వన్ స్టాప్ సెంటర్" గురించి ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. బాధిత మహిళల ఆశ్రయం కోసం, వారి సమస్య పరిష్కారం కోసం "సఖి వన్ స్టాప్ సెంటర్" ఆశ్రయించినప్పుడు వారి సమస్య తెలుసుకొని వాటిని పరిష్కరిం చుటకు వ్యవహరిం చవలసిన విధివిధానాల గురించి సిబ్బందికి పలు సూచనలు చేసినారు. సహృదయభావనతో వ్యవహరిస్తూ బాధిత మహిళలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ రాంబాబు, "సఖి వన్ స్టాప్ సెంటర్" అడ్మినిస్ట్రేటర్ ఉషారాణి, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎస్పి రావుల గిరిధర్





అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (జనం రిపోర్టర్ ): సమాజంలో సైబర్ నేరగాళ్లు అమాయకులు టార్గెట్ చేసి వారి ఖాతాలను ఖాళీ చేస్తున్నారని అటువంటి వారి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని మార్కండేయ స్వామి దేవాలయంలో సూక్ష్మ చిన్న తరహా మధ్య పరిశ్రమ (ఎం ఎస్ ఎం ఈ) ఆధ్వర్యంలో నిర్వహించిన సైబర్ సెక్యూరిటీ ట్రైనింగ్ వర్క్ షాప్ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సైబర్ సెక్యూరిటీ అవేర్నెస్ కార్యక్రమానికి హాజరైన చేనేత, కార్మికులు, మహిళా పొదుపు సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరాలు జరిగే విధానాన్ని వారికి క్లుప్తంగా వివరించారు. ముఖ్యంగా బ్యాంకు నుండి మాట్లాడుతున్నామని, లేదా మీ అబ్బాయి, లేదా మీ భర్తను అరెస్టు చేశామని పోలీసులమని కేసు లేకుండా చేస్తామని డబ్బు పంపించాలని, మరో రకంగా డబ్బు ఆశ చూపి లింకులు ఓపెన్ చేయాలని లోన్లు ఇస్తామని ఇలా పలు రకాలుగా కేటుగాళ్లు మాయ చేస్తారని వారి వలలో పడితే మీ బ్యాంకు ఖాతా ఖాళీ అవుతుందని హెచ్చరించారు. అంతర్జాతీయంగా జరిగే సైబర్ నేరాల పట్ల ఇప్పటికే సైబర్ క్రైమ్ కు పాల్పడుతున్న వారిని అనేక మందినీ అరెస్టు చేసి బాధితులకు అండగా ఉన్నామని ఎస్పీ తెలిపారు. సైబర్ నేరానికి గురి కాకపోవడమే ఉత్తమని ఎస్పి అన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే గంటలోపు 1930 కు డయల్ చేయాలని అనంతరం సమీప పోలీస్ స్టేషన్ కు వెళ్లి నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. బాధితులకు తగిన న్యాయం జరుగుతుందని ఎస్పీ అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఫోన్లు ఇచ్చినప్పుడు జాగ్రత్త గా ఉండాలన్నారు. పిల్లలు మీ తల్లిదండ్రుల ఫోన్లు తీసుకొని లింకులు ఓపెన్ చేస్తే మీ తల్లిదండ్రులు కష్టపడ్డ సొమ్మంతా కేటుగాళ్ల పాలవుతుందని హెచ్చరించారు. సమాజంలో ఇలాంటి నేరాలు తగ్గాలంటే ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలు విద్యార్థి దశనుండే వారికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించాలని, ఆ లక్ష్యం వైపు వారు వెళ్లేలా చూస్తే ఇలాంటి నేరాలు సమాజంలో తగ్గుముఖం పడతాయని ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎం ఈ నోడల్ ఏజెన్సీ సీనియర్ మేనేజర్ రాజకుమార్, ఆర్ డి ఎస్ సీఈవో చిన్నమ్మ థామస్, హై స్కూల్ హెచ్ఎం కృష్ణవేణి, చేనేత కంపెనీ డైరెక్టర్ పోబత్తి వెంకటస్వామి తోపాటు పలువురు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ జ్ఞాపకార్థం అనాధ ఆశ్రమానికి రూ.1,10,100 డొనేట్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ఫిబ్రవరి18 (జనం రిపోర్టర్) : బానూర్ బీడీఎల్ గ్రామ చివరిలోబిటి రోడ్డు నుండి వెళ్తున్న సందర్భంగా బైకుపై కిందపడి మృతి ఎమ్మెల్యే కాలే యాదయ్య గన్మెన్ ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మృతి చెందిన సందర్భంగా ఫిబ్రవరి 6న రోడ్డు ప్రమాదంలో శంకర్ పల్లి మండలం బుల్కపురం గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మృతి బాధాకరమని అతని స్నేహితులు అన్నారు.2018 కానిస్టేబుల్ బ్యాచ్ కు చెందిన శ్రీనివాస్ స్నేహితులు అతని కుటుంబానికి ఆర్థికంగా ఆదుకోవాలని అనుకున్నారు.అందులో భాగంగా స్నేహితుల నుంచి రూ.1,10,100 లను కలెక్ట్ చేశారు.ఆ డబ్బును కుటుంబ సభ్యులకు ఇవ్వాలని వెళ్లగా వారు నిరాకరించి,ఏదైనా అనాధ ఆశ్రమానికి డొనేట్ చేయాలని శ్రీనివాస్ కుటుంబ సభ్యులు సూచించారు.దీనితో కుటుంబ సభ్యుల సమక్షంలో మంగళవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని దన్నారంలో ఉన్న యజ్ఞ ఫౌండేషన్ వివేకానంద గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉజ్వల్ రాజ్ కు ఆ అమౌంట్ అందజేశారు.అలాగే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు.స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవాలని అనుకొని వారు మంచి మనసును చాటుకుంటే,కుటుంబ సభ్యులు అమౌంట్ ను అనాధ ఆశ్రమానికి ఇవ్వాలని సూచించి గొప్ప ఉదార స్వభావాన్ని చాటుకున్నారని పలువురు అంటున్నారు.ఈ కార్యక్రమంలో మృతి చెందిన శ్రీనివాస్ సోదరుడు బుచ్చి రాజ్,2018 కానిస్టేబుల్ బ్యాచ్ స్నేహితులు శ్రీశైలం, ప్రేమ్ సాయి, రాజ్ కుమార్,మహేష్ తదితరులు ఉన్నారు.

## బాలికల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు అధికారులు సమన్వయంతో పని చేయాలి కలెక్టర్ జె వెంకట మురళి



బాపట్ల జిల్లా :- (జనం రిపోర్టర్ ): బాలికల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. బాలికల సంక్షేమం, హక్కుల పరిరక్షణపై అనుబంధ శాఖల అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం ఆయన నిర్వహించారు. బాలికల హక్కుల పరిరక్షణకు జిల్లాస్థాయిలో కమిటీ నియమించనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. బాలికలు, మహిళల సంక్షేమం, ఆరోగ్యం, సంరక్షణ అంశాలపై జిల్లా సంయుక్త కలెక్టర్ నాయకత్వంలో కమిటీ పని చేస్తుందన్నారు. మహిళలు పని చేసే ప్రదేశాలలో స్నేహపూర్వక వాతావరణం కల్పించడం, సామాజిక భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, గ్రానైట్ పరిశ్రమలు, టెక్స్ టైల్స్, ఆక్వా పరిశ్రమలలో 18 సంవత్సరాలలోపు బాలికలు పనిచేయరాదన్నారు. నియమించనున్న కమిటీ జిల్లాలోని అన్ని పరిశ్రమలలో తనిఖీలు చేయాలన్నారు. 14 సంవత్సరాలలోపు బాలికలు బడిలోనే ఉండాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో బాలికలు పనిలో ఉండరాదన్నారు. పరిశ్రమలు అభివృద్ధికి ఎంతో అవసరమని, తద్వారా నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. పరిశ్రమలతో ఉత్పాదకత మెరుగు పడుతుందన్నారు. తనిఖీల సమయంలో ఈ విషయాన్ని గుర్తించి నిబంధనలు, మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. బాలికల సంరక్షణ కొరకు పనిచేస్తున్న సార్డ్స్, బచ్పన్ బచావో వంటి స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని ఆయన సూచించారు. పరిశ్రమలలో కార్మికుల ప్రాణాలు సంరక్షణ చాలా ముఖ్యమన్నారు. బాలికల ఆరోగ్యం, హక్కుల పరిరక్షణ కొరకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. కొన్ని పరిశ్రమలలో అధికంగా శీతలీకరణ కేంద్రాలు ఉన్నాయని, ఆ ప్రాంతంలో పనిచేసే వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. బాపట్ల జిల్లాలో ఆక్వా అనుబంధ పరిశ్రమలు, జీడి మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు, గ్రానైట్ పాలిషింగ్ యూనిట్లలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన యువత అధికంగా ఉన్నట్లు ప్రాథమిక సమాచారం ఉందన్నారు. ఈ నేపథ్యంలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో పరిశ్రమలలో పరిశీలన, అక్కడ పని చేసే వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రమాదాల సమయంలో ప్రాణాలు కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. అలాంటి వారి వివరాలను అభా లో నమోదు చేయాలన్నారు. వారి ఆరోగ్య బీమా, జీవిత బీమా, నిబంధనలు వర్తిస్తున్నాయా లేదా పరిశీలించాలన్నారు. వారి వృత్తిలో నైపుణ్యాల అభివృద్ధికి శిక్షణలు ఇవ్వడం ఎంతో అవసరమన్నారు. అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితం లభిస్తుందని వివరించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం శ్రీనివాసరావు, కార్మిక శాఖ అధికారి వెంకట శివ ప్రసాద్, మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా, కాలుష్య నియంత్రణ మండలి అధికారి, సార్డ్స్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ సుజని, బచ్పన్ బచావో మేనేజర్ తిరుపతిరావు, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## వర్షా కాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా, వరద నీటి కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలి.....




రామగుండం(జనం రిపోర్టర్) : రామగుండం:ఫిబ్రవరి 18. మురుగు నీరు నిలిచిపోకుండా శిథిలమైన నాలాలను పునర్నిర్మించేదుకు చర్యలు తీసుకోవాలని, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 10, 38, 39 డివిజన్ లలో పర్యటించి ఉపరితల కాలువలను పరిశీలించారు. 2 ఎ ఇంక్ లైన్ మోరీ వద్ద శిథిలమైన నాలా కారణంగా, మురుగు నీరు నిలిచిపోయిన నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షా కాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా వరద నీటి కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. 39వ. డివిజన్ లోని ఎన్ టి పి సి డంపింగ్ యార్డ్ ను పరిశీలించి, చెత్త పేరుకుపోకుండా కుప్పలను ఎప్పటికప్పుడు తొలగి%శీ%చాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా చెత్తను తగలబెట్టరాదని అన్నారు.ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఎస్ ఇ శివానంద్ ,డి ఇ ఇ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్య పై తలెత్తకుండ అధికారులకు ఆదేశం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



మడకశిర (జనం రిపోర్టర్) : మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ చర్యల్లో భాగంగా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు ఎం.ఎస్. రాజు హెచ్చరించారు మడకశిరలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఆధ్వర్యంలో ఆర్ డబ్ల్యూఎస్, ఎంపీడీఓలు, పీఆర్ శాఖల అధికారులతో వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. తాగునీటి సమస్యకు వచ్చిన నిధులను కేవలం తాగునీటి కోసమే ఖర్చు చేయాలని ఇతర పనులకు వినియోగించకూడదని అధికారులకు ఆదేశించారు 5మండలాల్లో తాగునీటి సమస్య ఉందని ఎవరైనా రోడ్డెక్కితే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు తాగునీటి సమస్య పరిష్కారానికి కావాల్సిన నిధులు, ఇతర సౌకర్యాల కోసం నియోజకవర్గం ఎమ్మెల్యేగా రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో మాట్లాడి తోడ్పాటు అందిస్తానని తెలియజేశారు గ్రామాల్లో ఉన్న రక్షిత మంచినీటి పథకాలతో పాటు శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకం ద్వారా వచ్చే తాగునీటిని కూడా వినియోగించుకుని సమస్య లేకుండా చూడాలి పంచాయతీల్లో ఉన్న ప్రతి ఎన్టీఆర్ సుజల స్రవంతి తాగునీటి శుద్ధ జల కేంద్రాలను వెంటనే పనిచేసేలా చేసి ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలని ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మండల కన్వీనర్లు జెడ్పిటిసి సభ్యులు ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు



## కార్పొరేషన్ల రుణ దరఖాస్తుల పరిశీలన




సింగనమల(జనం రిపోర్టర్) : మండల వ్యాప్తంగా బీపీఎల్ కుటుంబాలకు చెందిన బీసీ, రెడ్డి, కమ్మ, కాపు, కమ్మరి, శాలివాహన నిరుద్యోగ అభ్యర్థులు రుణాలు మంజూరు కొరకు దరఖాస్తు చేసుకున్న పలువురు నిరుద్యోగ యువత సర్టిఫికెట్లను పరిశీలన చేసినట్లు ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం మండల పరిధిలోని వెంకటాంపల్లి కెనరా బ్యాంకు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కల్లూరు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు గార్లదిన్నె పరిధిలో నమోదు చేసుకున్న అభ్యర్థులు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తుదారుల చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు పరిశీలన చేసినట్లు ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు.

## పొన్నూరులో ప్రత్యేక ఆధార్ క్యాంపులు: కమిషనర్



పొన్నూరు ఫిబ్రవరి 18. (జనం రిపోర్టర్) : పొన్నూరు మున్సిపల్ పరిధిలో ఈనెల 18 నుండి 21, 24 నుండి 28 వరకు కేటాయించిన కేంద్రాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రమేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్యాంపులలో 6 సం. లోపు చిన్నారులకు ఆధార్ కార్డులు జారీ చేయడం, బయోమెట్రిక్ మార్పులు, చేర్పులు చేస్తారన్నారు. షెడ్యూల్ ప్రకారం పట్టణంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం5 గంటల వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించబడును అన్నారు.

## గ్రామ దేవతల పూజలి సందర్భంగా ఈరోజు దారూర్మండలం మోమిన్ కుర్దు గ్రామాన్ని సందర్శించిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్..!!




ధరూర్ మండల పరిధిలోని మోమిన్ కురద్దు గ్రామంలో గ్రామ దేవత పూజా కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హాజరై మొక్కులు తీస్తున్నారు. మరియు ఆయన మాట్లాడుతూఅనంతరం నాయకులు మనోహర్ రెడ్డి ఇంట్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశమయ్యారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజి మార్కెట్ చైర్మన్లు రాములు, సంతోష్ కుమార్,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ రాజుగుప్త, మండల బీసీ సెల్ అధ్యక్షులు యాదయ్య, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు లింగారెడ్డి, మోమిన్ కుర్దు గ్రామ కమిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ కృష్ణ గౌడ్, నాయకులు,రవి కుమార్, శేఖర్ రెడ్డి, ప్రభు గౌడ్, వెంకటరెడ్డి, నరసింహారెడ్డి శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్, వెంకటయ్య గౌడ్, యువ నాయకులు శశాంక్ మహేష్, వంశీ శీను, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీవన ఉపాధి కింద కోళ్లు పంపిణీ, వెలుగు కార్యాలయంలో ముఖ్యఅతిథిగా ఆకుల విజయ్ కుమార్, బాబు,



నార్పల,(జనం రిపోర్టర్) : మండల కేంద్రంలోని మండల మహిళా సంఘాల వెలుగు కార్యాలయంలో జరిగిన పెరటి కోళ్ల పెంపకం జీవనోపాధి కింద కోళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు ,అయన మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకం జీవనోపాధి కింద కోళ్లను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను తీసుకొస్తున్నారు అందులో భాగంగానే మన నార్పల మండలానికి 25 యూనిట్లు కోళ్లు రావడం జరిగింది ఆ కోళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమేష్ రెడ్డి , అసిస్టెంట్ డైరెక్టర్ ఉపేంద్ర ,%ూావీ% తిప్పమ్మ,,వెటర్నరీ డాక్టర్ గోవిందరాజు ,వెలుగు సిబ్బంది , టీడీపీనాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## ఆలపాటిని ఎమ్మెల్సీగా గెలిపిద్దాం: మాజీ మంత్రి దేవినేని



పొన్నూరు ఫిబ్రవరి 18.(జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా పొన్నూరు రూరల్ మండలం ములుకుదురు గ్రామంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ,మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కూటమి బలపరచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపిద్దామని ఆయన పిలుపునిచ్చారు. వైసీపీ తన ఐదేళ్ల పాలనలో ప్రజాధనాన్ని లూటీ చేసిందని, వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని దేవినేని ఉమా ఆరోపించారు. 2024 సార్వత్రిక ఎన్నికల స్ఫూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర నేతృత్వంలో పొన్నూరు నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ కూటమి అభ్యర్థికి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మన్నవ సుబ్బారావు, మాదాల వెంకటేశ్వర రావు, బొర్రు రామారావు, మొసిన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ ఐ సి ఫైనల్స్ కి గొబ్బిళ్ళ అక్షర స్కూల్ విద్యార్థినులు



నందలూరు, ఫిబ్రవరి 18, (జనం రిపోర్టర్ ): జాతీయ స్థాయిలో ప్రతి ఏటా జరిగే ప్రతిష్టాత్మక నేషనల్ స్టూడెంట్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ (ఎన్ ఎస్ ఐ సి) 2025, సీజన్-8 కాంపిటీషన్ లో వరుసగా రెండో సారి ఫైనల్స్ కి సెలెక్ట్ అయ్యి ఫిబ్రవరి 20 వ తేదీన బెంగళూరు లో జరగనున్న ప్రతిష్టాత్మక చివరి దశకు మండలం లోని గొబ్బిళ్ళ అక్షర స్కూల్ విద్యార్థినులు ఎన్. లక్ష్మీ చైతన్య, ఎస్. జైనాబ్ లు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, కరెస్పాండెంట్ గొబ్బిళ్ళ శ్రీనాథ్ లు మాట్లాడుతూ గత సంవత్సరం %ళి2023-24ెి% బెంగళూరు లో జరిగిన ఫైనల్ కాంపిటీషన్ లో పాల్గొని గోల్డ్ మెడల్ పొంది మొదటి ర్యాంక్ ని సాధించారని తెలియజేసారు. దీనికి కృషి చేసిన విద్యార్థుల మెంటర్ వరప్రసాద్ ను యాజమాన్యం అభినందించారు. గత సంవత్సరం లాగా ఈ సారి కూడా తమ విద్యార్థినులు ఎన్ఎస్ఐసి ఫేస్ 2 లో అద్భుతమైన ప్రతిభను కనబరిచి జడ్జీలను అబ్బురపరిచి ఫైనల్ కు చేరుకున్నారని తెలియజేసారు. ఇది మండలం లోని ప్రతీ ఒక్కరు గర్వించ దగ్గ విషయమని తెలిపారు. విద్యార్థుల లోని ప్రతిభని గుర్తించి సరైన ఆదునిక పద్ధతులలో నైపుణ్యాలను జోడిస్తే గ్రామ స్థాయి పిల్లలు కూడా జాతీయ స్థాయిలో ఎన్నో అద్భుతాలను సాధించగలరు అని తెలిపారు.

## సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు




నందలూరు, ఫిబ్రవరి 18, (జనం రిపోర్టర్ ): మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలు ప్రశాంతంగా జరిగినట్లు ఎంపీడీవో రాధాకృష్ణంరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 54 యూనిట్లకు గాను మండలం నుండి 422 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అన్నారు. అందులో 379 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని తెలిపారు. యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, కెనరా బ్యాంక్ మేనేజర్లు ఇంటర్వ్యూలలో పాల్గొనడం జరిగిందని అన్నారు. ఇంటర్వ్యూలకు పెద్ద సంఖ్యలో ప్రజలు రావడంతో స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## మొయినాబాద్ కోడి పందేల కేసులో స్వాధీనం చేసుకున్న కోళ్లను వేలం వేసిన కోర్టు

### వేలం పాటలో రూ. 16.65 లక్షలకు అమ్ముడుపోయిన 84 కోళ్లు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : మోహినాబాద్ ఫిబ్రవరి 18 (జనం రిపోర్టర్ ): ఈ నెల 12న హైదరాబాద్ శివారులోని మొయినాబాద్ మండలం తోల్కట్టలో ఓ ఫాంహౌస్లో కోడి పందేలు నిర్వహిస్తూ 64 మంది పట్టుబడగా 85 కోళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దాంట్లో ఒకటి మృతిచెందగా మిగిలిన వాటిని రాజేంద్రనగర్ ఉప్పర్ పల్లి కోర్టుకు తరలించారు అయితే న్యాయమూర్తి వేలంపాట నిర్వహించడంతో.. వేలంపాట సమాచారం అందుకున్న పందెం రాయుళు భారీ సంఖ్యలో తరలివచ్చారు వీరిలో ఏపీ లోని రాజమహేంద్రవరం, ఏలూరు, నూజివీడు తదితర ప్రాంతాలకు చెందిన వారున్నారు .ఇదే కేసులోని నిందితుల అనుచరులు సైతం పాల్గొని తమ కోళ్లను దక్కించుకున్నారు.

## సజావుగా సబ్సిడీ లోన్ల ఇంటర్వ్యూలు



శింగనమల నియోజకవర్గం / నార్పల ఫిబ్రవరి 18(జనం రిపోర్టర్ ): నార్పల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గంగావతి అధ్యక్షతన సబ్సిడీ లోన్ లకు సంబంధించిన ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగినది. ఈ ఇంటర్వ్యూలకు ఆయా బ్యాంక్ మేనేజర్ల సమక్షంలో జరిగినవి. మంగళవారం రోజున మొత్తం 290 మందికి గాను మంగళవారం కదా ఈరోజు 220 మంది మాత్రమే హాజరయ్యారని ఎంపీడీవో గంగావతి తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు 91 మంది, అనంత ప్రగతి గ్రామీణ బ్యాంక్ కు 56 మంది, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు 33 మంది, వెంకటాంపల్లి కెనరా బ్యాంకుకు 31 మంది, కేశేపల్లి బ్యాంక్ ఆఫ్ బరోడాకు 9 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపీడీవో తెలిపారు. బుధవారం చివరి రోజున కూడా సబ్సిడీలోన్లకు సంబంధించిన ఇంటర్వ్యూలు కొనసాగుతాయని, ఇంటర్వ్యూలకు హాజరయ్యే ప్రతి ఒక్కరూ రెండు సెట్లు జిరాక్స్ కాపీలు తీసుకురావాలని ఎంపీడీవో గంగావతి తెలిపారు.

## అంగన్వాడి టీచర్లకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం




గుడిబండ(జనం రిపోర్టర్ ): మండలం కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అమరాపురం, గుడిబండ, అంగనవాడి టీచర్లకు మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మంగళవారం టీచర్లకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓ రవిచంద్ర కూమార్, హెడ్మాస్టర్ గోవిందప్ప, ఎం ఆర్ పి లు లోకేష్ కృష్ణ, హరికృష్ణ, గోపాల్ పూర్వ ప్రాథమిక విద్య శిక్షణ తరగతులు నిర్వహించి వాటి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కమలమ్మ, అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ట్రైబల్ మినిస్టర్ గుమ్మిడి సంధ్యారాణి రాజవొమ్మంగి మండల పర్యటన



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 18 (జనం రిపోర్టర్ ): ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార నిమిత్తం రాజవొమ్మంగిలో బుధవారం ఉదయం 10గ.లకు శ్రీ జయలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెదేపా పార్టీ మండల కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి హాజరవుతారని, అలాగే రంపచోడవరం ఎంఎల్ఏ మిరియాల శిరీష దేవి భాస్కర్,నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు దాడి రత్నాకర్,చెల్లుబోయిన శ్రీనివాస్,మాజీ ఎంఎల్ఏ లు విచ్చేయనున్నారని గొల్లపూడి పెద్దిరాజు ఓ ప్రకటనలో తెలిపారు ఈకార్యక్రమానికి కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

## జిల్లా ఎస్పి కె.నారాయణ రెడ్డి , ఐపీఎస్ జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఎస్పి..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 18(జనం రిపోర్టర్ ): మొదటగా జిల్లా నందు నమోదు అయిన కేసుల యొక్క వివరాలు అడిగి తెల్సుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఎస్పి మాట్లాడుతూ ఎలాంటి ఫైల్ లు పెండింగ్ లో ఉంచవద్దు, ఎప్పటికప్పుడే అప్డేట్ చేసుకోవాలని అదేవిధంగా ఆన్లైన్ నందు కూడా ఎలాంటి ఫైల్స్ పెండింగ్ లో పెట్టవద్దు, ప్రతి యొక్క పోలీస్ అధికారి Functional vertical ల పైన ప్రత్యేక దృష్టి కేటాయించాలని యూఐ కేసులు, ఎన్ బి డబ్లు ఎస్, పాత పెండింగ్ కేసులు, పి ఓ సి ఎస్ ఓ కేసులు, ఎస్సీ ఎస్టీకేసులు మరియు ఎన్ డి పి ఎస్ ఆక్ట్ కేసుల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, కోర్ట్ డ్యూటి ఆఫీసర్స్ తో పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం లో ఉండి కేసులలో కన్విక్షన్ శాతాన్ని పెంచాలని జిల్లా ఎస్పి గారు తెలిపినారు. పోలీస్ అధికారులు ప్రతి శనివారం పోలీస్ స్టేషన్ సిబ్బంది తో సమావేశాలను తప్పని సరిగా ఏర్పాటు చేసుకొని అందరూ పోలీస్ సిబ్బందితో పోలీస్ అధికారులు మాట్లాడాలి పోలీస్ అధికారులందరు రోడ్డు ఆక్సిడెంట్ లు, ఆత్మహత్యలు జరుగుటకు కారణాలు తెలుసుకొని వాటిని తగ్గించాలని ప్రజలలో సిసిటివి ల పైన అవగాహన కల్పించాలని,పోలీస్ అధికారులు ప్రజలతో మమేకం అయి పని చేయాలని, డైల్ 100 కాల్స్ పైన నిర్లక్ష్యం చేయవద్దు అని,చోరీ కేసులపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని,దొంగతనాలపైన ప్రజలలో అవగాహన కల్పించాలని ఎస్పీ తెలిపినారు.ఇట్టి కార్యక్రమం లో అదనపు ఎస్పి శ్రీ టివి హనుమంత్ రావు గారు, తాండూర్, పరిగి ,వికారాబాద్,డిసిఆర్బి డిఎస్పి మరియు ఏఆర్ డిఎస్పి గార్లు, జిల్లా ఇన్స్పెక్టర్ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింద.

# చలో హైదరాబాద్

### ఆరు గ్యారంటిల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం ఈనెల 20న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



రంగారెడ్డి జిల్లా జనం రిపోర్టర్ ఫిబ్రవరి 18 (జనం రిపోర్టర్ ): చేవెళ్ల మండల ఆలూరు గ్రామంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(PDSU)చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బి. శ్రీకాంత్ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, 420హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (PDSU) చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బి. శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, చేసిన వాగ్దానాలు 14 నెలలు పూర్తవుతున్న అమలు కాలేదని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎన్నికలలో ఇచ్చిన హామీలు, ప్రకటించిన పథకాలన్నీ అమలు చేస్తామని నేటికీ అమలు చేయలేక పోయారని విమర్శించారు. మోసపు వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ నేడు అమలు చేయలేక కాలయాపన చేస్తుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో పాలకులకు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పేదోడిని కొట్టి ఉన్నోనికి పెట్టు అనే చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని,గత బిఆర్ఎస్ ప్రభుత్వ విదానాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని విమర్శించారు. తక్షణమే ప్రజలకు ఇస్తామన్న గ్యారెంటీలను, హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు ప్రజలపట్ల ఒకే వైఖరి కలిగి ఉన్నాయని, ప్రజలు చైతన్యమై పాలకులకు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. హామీలు, వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ప్రదర్శన,సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాఘవేందర్,నరేష్,శ్రీనాథ్ ,పోచయ్య,నర్సింలు, పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ దేవస్థానం ప్రాంగణంలో స్టీల్ క్యూ లైన్ ఏర్పాటుకు విరాళం



పెదకాకాని(జనం రిపోర్టర్ ): ప్రెస్ నోట్ ది. 18-02-2025 ఆలయ ప్రాంగణంలో స్టీల్ క్యూ లైన్ ఏర్పాటు రూ.50,000/- విరాళం. గుంటూరు జిల్లా పెదకాకాని గ్రామ వాస్తవ్యులు లి బండారు రామారావు (రాము) ధర్మపత్ని ధనలక్ష్మి దంపతులులి మంగళ వారం ఉదయం ఆలయ ప్రాంగణంలో ఉచిత ప్రసాద వితరణ చేయుటకు ఏర్పాటు చేయుచున్న స్టీల్ క్యూలైన్లకు రూ. 50,000/-లు నగదును ఆలయ ఉప కమిషనర్ ద్వారా కాంట్రాక్టర్ కి అందించినట్లు దేవస్థాన ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలా కుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకమునకు భక్తులు విరివిగా విరాళము సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా ఉప కమిషనర్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు. దాతలకు ప్రత్యేక దర్శనం,వేద ఆశీర్వచనం చేయించి శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి చిత్రపటం అందజేశారు. సం/- గోగినేని లీలా కుమార్, ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి.

## మాజీ సీఎం కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ యూత్ లీడర్ ఉదయ్ కిరణ్ గౌడ/



రంగారెడ్డి జిల్లా రిపోర్టర్ ఫిబ్రవరి 18 శంకర్‌పల్లి:(జనం రిపోర్టర్ ): తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కెసిఆర్ ను మంగళవారం ఆయన నివాసంలో మల్కాజిగిరి నియోజకవర్గం ఆల్వాల్ మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఉదయ్ కిరణ్ గౌడ్ పుష్పగుచ్ఛమిచ్చి, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ పరిపాలనను కోరుకుంటున్నారని, తిరిగి మళ్లీ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని మాజీ సీఎం తెలిపినట్టు ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్లో వైద్యుడి నిర్లక్ష్యంతో మహిళ మృతి..!!

### హాస్పిటల్ ముందు మృతదేహంతో ఆందోళన చేస్తున్న కుటుంబసభ్యులు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి :చేవెళ్ల ఫిబ్రవరి 18( జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా పూడూరు మండలం అంగడి చిట్టెంపల్లి గ్రామానికి చెందిన మమత,రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం వచ్చింది .ఆపరేషన్ చేసే క్రమంలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఇంజక్షన్ వికటించి మహిళ మృతి చెందిందని ఆరోపిస్తూ హాస్పిటల్ ఎదుట మహిళ మృతదేహంతో నిరసనకు దిగారు కుటుంబ సభ్యులు.....

# కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభిస్తాం

పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించకుంటేపరిగి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభిస్తామని వికారాబాద్ జిల్లా పరిగి మండల కేంద్రంలో నిర్వహించిన భారత హక్కుల పరిరక్షణ పరిగి మండల రాజ్యాధికార సాధన సభలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రాజస్థాన్ చతిస్గడ్ తరహాలోనే తెలంగాణలోనూ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించేంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తమ పోరాటం ఆగబోదని స్పష్టీకరణ..!! వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ఫిబ్రవరి 18 (జనం రిపోర్టర్) : పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించకుంటే పరిగి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు మంగళవారం వికారాబాద్ జిల్లా పరిగి మండల కేంద్రంలో సంఘం సంఘం మండల అధ్యక్షులు పసుల చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి పరిగి మండల రాజ్యాధికార సాధన సభకు ముఖ్య అతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే అదే నెల నుంచి వికలాంగుల 6000 పెన్షన్ పెంచడంతోపాటు ఆర్టీసీలో వికలాంగులకు 100 శాతం ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016 సమర్థవంతంగా అమలు చేస్తామని రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని నాడు పిసిసి అధ్యక్షుని హెూదాలో మునుం పెట్టి మరి వికలాంగులకు హామీలు ఇచ్చి వికలాంగుల ఓట్లను కొల్లగొట్టి వికలాంగుల ఓట్లతో ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 14 నెలల పాలనలో వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడమే అడుగడుగున వికలాంగుల సమాజంపై వివక్ష ప్రదర్శిస్తూ వికలాంగుల సమాజాన్ని చిన్న చూస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల సమాజాన్ని చిన్నచూపు చూస్తున్నారు అనడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోను పరిశ్రమల రంగంలో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ ఉంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకువచ్చిన %మీవీజు% పాలసీల్లో వికలాంగులకు రిజర్వేషన్ లేకుండా చేసిందని ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన ఉచిత ప్రయాణ హామీని నేటి వరకు నెరవేర్చలేదని అధికారంలోకి వస్తే రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ వికలాంగుల సమాజాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తే నేటి వరకు ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా తెలంగాణలో వికలాంగుల అట్రాసిటీ చట్టం అమలును గాలికి వదిలేసిందని ఆఖరికి డిసెంబర్ 3 అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించే వికలాంగులు క్రీడలకు గత ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాకు 70 వేలు కేటాయిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 70 లను 50 వేలకు గురించి వికలాంగుల సమాజం పట్ల వివక్ష ప్రదర్శించారని అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ %ూ×జజ% 2024 మేనిఫెస్టోలో పేజి నెంబర్ 9 ఐటెం నెంబర్ 8లో గతంలో తమ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాలైన రాజస్థాన్ చతిస్గడ్ ల తరహాలోనే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో వికలాంగులకు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్లు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించకుండానే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు కుట్రలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించి అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి పంపుతామన్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారి ప్రకటనను భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి స్వాగతిస్తుందని బీసీలతో పాటే తెలంగాణలో పైసా ఖర్చు లేకుండా తెలంగాణలో ఉన్న 12769 గ్రామ పంచాయితీల్లో 25 వేల 538 మంది వికలాంగులకు రాజకీయ అవకాశాలు కల్పించి %ూ×జజ% వికలాంగులకు ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సంఘం పరిగి మండల అధ్యక్షులు పసుల చంద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి పాల్గొన్న వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుదీర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ సాధన కోసం తమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలో ఎంతటి పోరాటానికైనా శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు సంఘం పరిగి మండల అధ్యక్షులు పసుల చంద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ సంఘం పరిగి నియోజకవర్గ ఇంచార్జ్ ఇప్పటూరి లక్ష్మయ్య దోమ మండల అధ్యక్షులు చుక్కయ్య సంఘం యువజన విభాగం నాయకులు సిద్దు పరిగి మండల ఉపాధ్యక్షులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి శోభాయాత్ర లో పాల్గొన్న

- అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్....



రామగుండం(జనం రిపోర్టర్ ): రామగుండం:ఫిబ్రవరి 18. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల తాసిల్దార్, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శోభాయాత్ర నిర్వహించడం జరిగింది. శోభయాత్రకు ముఖ్య అతిథిగా అంతర్గాం తాసిల్దార్ రెడ్ క్రాస్ సొసైటీ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్, తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ శోబయాత్రలో పాల్గొని, వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగిందని రవీందర్ పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ.. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి శోభాయాత్రకు నన్ను ముఖ్య అతిథిగా ఆహ్వానించడం చాలా అదృష్టకరంగా భావిస్తూ, శోభాయాత్ర వెలుగుల కాంతులతో, కళాకారులతో, మహిళ కోలాటాలతో, వెంకటేశ్వర స్వామి మహిషి పంజారిల వేషధారణలతో కళాకారుల మధ్య శ్రీ వెంకటేశ్వర స్వామి శోభయాత్ర ఘనంగా నిర్వహించడం జరిగిందని, ఈ శోభాయాత్రలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గం తాసిల్దార్ తూమ్ రవీందర్ పటేల్, ఆలయ కమిటీ చైర్మన్ బొంకూరు శంకర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజగోపాల్, పెద్దపల్లి జిల్లా పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ప్రభాకర్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా సెక్రెటరీ సత్యనారాయణ, కొమురయ్య, లంకల బ్రహ్మానంద రెడ్డి,వివిధ సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, భక్తులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## అన్నీ ఉన్నా... అల్లుడి నోట్లో శని....
## అన్న చందాన వెనిగండ్ల గ్రామ పంచాయతీ




పెదకాకాని (జనం రిపోర్టర్ ): అన్నీ ఉన్నా.. అల్లుడి నోట్లో శనిలి అన్న చందాన... వెనిగండ్ల గ్రామ పంచాయతీ ఉంది. పంచాయతీలో సుమారు రూ.1కోటి,70 లక్షలు నిధులు ఉన్నా అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామంలో శివారు కాలనీలైన ఎస్సీ,ఎస్టీ కాలనీలలో డ్రైనేజీ, పారిశుధ్యం అధ్వానంగా ఉంది. కొద్దిపాటి వర్షానికి డ్రైనేజీలు పొంగి, పొర్లి రోడ్ల పైన, ఇళ్లలోకి మురుగునీరు వస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. గతంలో సిమెంట్ రోడ్లు పనులు చేసిన కాంట్రాక్టులకి డబ్బులు చెల్లించకపోవడంతో కొత్తగా పనులు చేయడానికి కాంట్రాక్టర్ల లు ఎవరు ముందుకు రావడం లేదు. దీంతో పంచాయతీలో నిధులు కదలకుండా అట్లానే ఉన్నాయి. గ్రామంలో సర్పంచి వార్డు మెంబర్లు, సర్పంచ్ రెండు వర్గాలుగా విడిపోయి గ్రామ అభివృద్ధికి ఆటంకం కలుగుతుంది. గ్రామంలో ఏ పని చేయాలన్నా ఒకరికి ఒకరు అడ్డుకోవడంతో ఎక్కడ పనులు అక్కడే ఉండిపోయాయి. చివరికి బ్లీచింగ్ గాని, పాంకింగ్ చేయటం మర్చిపోయారు. గ్రామంలో అంత నిధులు ఉన్నా గ్రామాభివృద్ధికి నోచుకోలేదని గ్రామంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలో పనులు ఎక్కడ వేసిన గొంగళి అన్న చందాన అభివృద్ధి ఆమడ దూరంలో ఆగిపోయింది. మంచినీటి సమస్య తీవ్రంగా మారింది. పైపులు రిపేర్ల సాకుతో రెండు మూడు రోజులకు ఒకసారి నీటిని వదులుతున్నారని వారు విచారణ వ్యక్తం చేశారు. శివారు కాలనీలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, అధ్వానంగా ఉండి మురుగునీటిలో దోమలు దోమల చేరి అనేక వ్యాధులు వచ్చిన సందర్భం లేకపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పంచాయతీలో ఉన్న నిధులతో రామాభివృద్ధి చేయాలని ప్రజల కోరుతున్నారు.

## కూటమి అభ్యర్థి గెలుపుకై జనసేన
## పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



రాజవొమ్మంగి,ఫిబ్రవరి 18 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని కొండపల్లి పంచాయితీ పరిధిలో కూటమి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంని భారీ మెజారిటీతో గెలిపించాలని మొదటి ప్రాధాన్యత ఓటు 1లో వేసి గెలిపించాలని జనసేన పార్టీ నాయకులు పి వి ఎస్ అప్పారావు అధ్యక్షతన మంగళవారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు గ్రాడ్యుయేట్ ఓటర్లను కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కొండపల్లి జనసేన పార్టీ పంచాయితీ ఇంచార్జి పరిశిక దుర్గా సుమంత్ (సన్నీ),మండల జనసేన పార్టీ నాయకులు పి.వి.ఎస్.అప్పారావు,గుర్రం సాయి,రాజాని నాని,నాగేంద్ర, కడిమి ప్రసాద్,బగ్గు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
## శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్



రంగారెడ్డి జిల్లా ఫిబ్రవరి 18 శంకర్‌పల్లి(జనం రిపోర్టర్) : అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని శంకర్‌పల్లి మండల అభివృద్ధి అధికారి వెంకయ్య గౌడ్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై ఎర్వగూడ గ్రామస్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఏపీపీ ద్వారానే ఆన్లైన్లో జరుగుతాయన్నారు. కార్యక్రమంలో అధికారులు అబ్దుల్ హసీన్ తదితరులు పాల్గొన్నారు.

## కంఠమేశ్వరునికి బోనాల పండుగకు హాజరైన ఎమ్మెల్యే దొంతి



వరంగల్ (జనం రిపోర్టర్) : నర్సంపేట మండలం ముతోజిపేట గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠమేశ్వరుని బోనాల పండుగకు నిర్వహించడం జరిగింది. ఈ బోనాల పండుగకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముతోజిపేట గౌడ సంగం బొట్టు పెద్ద మనిషి వేముల చిన సాంబయ్య గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు మండ కుమార్, గౌడ సంఘం ఉపాధ్యక్షులు దూపటి మల్లయ్య గౌడ్ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి మంగళవారం ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్,మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ , మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్,కార్యదర్శి పోశాల రాంబాబు గౌడ్, ,దూపటి సుదర్శన్ గౌడ్,కోశాధికారి తాళ్లపెల్లి రవీందర్ గౌడ్ విగ్రహా ల దాత మండ రాజు గౌడ్, దూపటి కనుకయ్య గౌడ్,బూర సుమన్ గౌడ్, గాదెగోని శ్రీనివాస్ గౌడ్, మండ మహేందర్ గౌడ్, తాళ్ల పెల్లి విజేందర్ గౌడ్,దూపటి చేరాలు గౌడ్, దూపటి ఆనంద్ గౌడ్,సుదర్శన్ గౌడ్,గాంధీ గౌడ్, బుచ్చిరాములు గౌడ్, వెంకటేవర్లు గౌడ్, దూపటి కిరణ్ గౌడ్, దూపటి నవీన్ గౌడ్, దూపటి కర్ణాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బానోత్ లక్ష్మన్ నాయక్, బైరి మురళి, గజ్జి రాజు,తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ ఎస్టీ కేసుపై విచారణ చేసిన డిఎస్పి వెంకటేశ్వర్లు



గుడి బండ (జనం రిపోర్టర్) : గుడిబండ పోలీస్ స్టేషన్ లో పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు పర్యటించి గత కొన్ని రోజుల క్రితం మడకశిర వైసీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప,మాజీ జెడ్పిటిసి జిబి శివకుమార్ లపై గుడిబండ జడ్పిటిసి భూతరాజు కులం పేరుతో దూషించారని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో పోలీసులు ఈరలక్కప్ప, శివకుమార్ లపై పోలీసులు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారు ఈ సందర్భంగా మంగళవారం పెనుగొండ డిఎస్పీ వెంకటేశ్వర్లు ఫిర్యాదుదారుడు భూతరాజు,సాక్షులను విచారించారు డీఎస్పీ వెంకటేశ్వర్లు వెంట సిఐ రాజ్ కుమార్, ఎస్ఐ రాజా కుళ్ళయప్ప పాల్గొన్నారు

## అసెంబ్లీ కో, కన్వీనర్,
## నియోజకవర్గ కందుకూరు శ్రీనివాస్ రెడ్డి,



సింగనమల(జనం రిపోర్టర్ ): బిజెపి సింగనమల నియోజకవర్గం 18/02/2025 భారతీయ జనతా పార్టీ సింగనమల నియోజకవర్గం అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ,కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. విషయం ఏమనగా సింగనమల నియోజకవర్గం లో పురాతన ఆలయాల మరమ్మతులు, సుందరీకరణ, పర్యాటక క్షేత్రాలుగా పురాతన ఆలయాలను తీర్చిదిద్దాలని కేంద్ర, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రుల సహకారం తీసుకుని, ఉదాహరణకు సింగనమల మండల కేంద్రంలో ఉన్న రామాలయం, నార్పల మండల కేంద్రంలో పాత బస్టాండ్ దగ్గర ఉన్న శివాలయం, పుట్లూరు మండలం కేంద్రంలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం, శివాలయం, గణపతి దేవాలయం, ఎల్లునూరు మండల కేంద్రము లో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం మరియు తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహకారంతో సింగనమల నియోజకవర్గం లోని ప్రతి మండల కేంద్రంలో టిటిడి కళ్యాణ మండపం, వెంకటేశ్వర స్వామి గుడి నిర్మించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు ఎమ్మెల్యే గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. కార్యక్రమంలో నార్పల మాజీ మండలాధ్యక్షులు కమ్మరి కాశీ విశ్వనాథ్, ఎస్సీ మోర్చ మాజీ మండలాధ్యక్షుడు రామ్మోహన్, గార్లదిన్నె మాజీ మండల అధ్యక్షుడు గోవిందు, మాజీ ఉపాధ్యక్షులు బోయ వెంకటేష్, బొంత రామాంజనేయరెడ్డి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థి కుటుంబాన్ని
## పరామర్శించిన సిపిఐ ఎస్ఎఫ్ఐ నాయకులు



గుడి బండ (జనం రిపోర్టర్ ): మండ లంలోని మందలపల్లి బిసి బాలుర వసతి గృహంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థి శత్రు సింహ పై చేయి చేసుకున్న హాస్టల్ వర్కర్ నాగేంద్ర పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థి ఇంటికెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా సిపిఐ నియోజవర్గ కార్యదర్శి ఆర్.జి.పవిత్ర ఏఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శేషం మహేంద్ర మాట్లాడుతూ గుడిబండ మండలంలోని మందలపల్లి లోని బిసి హాస్టల్ చదువుతున్న విద్యార్థి శత్రుసింహ పై చేయి చేసుకోవడమే కాకుండా బూతు పదజాలంతో దూషించడం ఎంతవరకు న్యాయమని ఏఐఎస్ఎఫ్ గా ఖండిస్తున్నట్లు అలాగే జిల్లా జిల్లా బీసీ శాఖ మంత్రి సవితమ్మ,ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఈ విషయంపై జోక్యం చేసుకొని హాస్టల్ వార్డెన్ కేశవప్ప అలాగే అటెండర్ నాగేంద్ర ను వెంటనే సస్పెండ్ చేయాలని ఏఎస్ఎఫ్ఐ గా కోరుతున్నామని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఏఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలకు శ్రీకారం చుట్టి ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహామూర్తి కదిరి టౌన్ సెక్రెటరీ మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు నుండి జూరాల
## డ్యాం వరకు భీటీ రహదారి మంజూరు చేయండి

### స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి
### నిధుల మంజూరుకు ఎమ్మెల్యే హామీ



**ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18(జనం రిపోర్టర్ ): ఆత్మకూరు నుండి మూలమల్ల మీదుగా నందిమల్ల జూరాల డ్యామ్ వరకు 11 కిలోమీటర్ల మేర బీటీ రహదారి కోసం నిధులు మంజూరు చేయాలని గ్రామాల అభివృద్ధికి సహకరించాలని మూలమల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. రెండు నెలల్లో బిటి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాయచూరు పరమేష్ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా ఆత్మకూరు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వినయ్ కుమార్ రెడ్డి మక్తల్ యూత్ కాంగ్రెస్ నాయకులు తులసిరాజ్ యాదవ్ మూలమల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి మూలమల గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ సుధాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.ప్రతాపరెడ్డి, తిరుమలేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.**

# లోన్ ఈఎంఐలు ఎంత తగ్గుతాయ్? ఆర్బీఐ ప్రకటన ప్రభావం ఎలా ఉంటుంది

పర్సనల్ ఫైనాన్స్, రెపో రేట్, ఈఎంఐ, లోన్స్పాటో
కీలక వడ్డీ రేట్ల సవరణ ప్రకటన సందర్భంగా పావు శాతం
వడ్డీని తగ్గిస్తున్నట్టు భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రకటించింది.
ఇటీవల బడ్జెట్లో కూడా రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని ఆర్థిక మంత్రి ప్రకటించారు.
దీంతో ముఖ్యంగా ఉద్యోగస్తులకు ఎంతో లబ్ది చేకూరుతుందని చెబుతున్నారు.
మెల్లిగా చతికిలబడుతున్న ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేందుకు కేంద్రం ఈ డబుల్ బూస్టర్ డోస్
ఇచ్చినట్లుగా భావిస్తున్నారు.
పావు శాతం తగ్గింపు చిన్నగా అనిపించినప్పటికీ, ఇది ఇచ్చే మల్టిప్లయర్
ఎఫెక్ట్ మాత్రం దేశ ఆర్థిక వ్యవస్థపై స్పష్టంగా ఉంటుంది.
ఇకపై కూడా వడ్డీ రేట్లు మరింత తగ్గే అవకాశాలు ఉన్న తరుణంలో రుణగ్రహీతలకు
ఎంతోకొంత మేలు కచ్చితంగా జరిగే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

## వడ్డీ రేట్లు ఎందుకు తగ్గుతాయి?



ఆర్బీఐ గవర్నర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన సంజీవ్ మల్హోత్రాకు ఇది మొదటి మానిటరీ పాలసీ కమిటీ మీటింగ్. ఈ సమావేశంలో ఆయన రెపో రేటును 6.50 నుంచి 6.25 శాతానికి తగ్గించినట్టు వెల్లడించారు.ఆర్థిక అవసరాల కోసం బ్యాంకులు ఆర్బీఐ దగ్గర తీసుకునే రుణానికి చెల్లించే రేటును రెపో రేటు అంటారు.ఇది చాలా కీలకమైన అంశం. ఇందులో హెచ్చుతగ్గులు బ్యాంకింగ్ రంగంపైన ప్రభావం చూపిస్తాయి. రెపో రేటు పెరిగినప్పుడల్లా వడ్డీ రేట్లు ఎలా పెరుగుతాయో, తగ్గినప్పుడు కూడా ఆ ప్రభావం వడ్డీ రేట్లపై ఉంటుంది.దేశ ఆర్థిక వ్యవస్థ పనితీరు, ద్రవ్యోల్బణం, బ్యాంకుల దగ్గర నగదు లిక్విడిటీ వంటి అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని మానిటరీ పాలసీ కమిటీలో ఉండే ఆరుగురు సభ్యుల బృందం నిర్ణయం తీసుకుంటుంది. ఈ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించే ఆర్బీఐ గవర్నర్ ఈ నిర్ణయాన్ని ప్రకటిస్తారు.2023-24 ఆర్థిక ఏడాదిలో 8.2 శాతంగా ఉన్న జీడీపీ వృద్ధి రేటు గత కొన్ని త్రైమాసికాల నుంచి మందగిస్తూ వచ్చింది. 2024-2025 ఏడాదిలో వృద్ధి రేటు కేవలం 6.4 శాతానికి మాత్రమే పరిమితం కావొచ్చనేది ప్రభుత్వ అంచనా. ఇది నాలుగేళ్ల కనిష్ఠ స్థాయి.ద్రవ్యోల్బణం కూడా పెరుగుతూ ఉండడంతో సామాన్యులకు ఊపిరాడని స్థితి నెలకొంది. దీంతో దేశీయంగా ప్రజల కొనుగోలు సామర్థ్యంలో కూడా అనూహ్య మార్పులు వచ్చాయి. ముఖ్యంగా మెట్రో నగరాలు, పట్టణాల్లో ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతూ వస్తోంది. టూ వీలర్, ఫోర్ వీలర్ అమ్మకాలు, ఎఫ్ఎంసీజీ కంపెనీల ఉత్పత్తుల అమ్మకాలు, కంపెనీల లాభదాయకత వంటివన్నీ మెల్లిగా ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలో ఉందనే సంకేతాలను ఇస్తూ వస్తున్నాయి.అందుకే కేంద్ర బడ్జెట్లో ఐటీ శ్లాబ్స్ రిలీఫ్ ప్రకటిస్తే, ఆర్బీఐ ఇప్పుడు వడ్డీ రేట్లలో కోత విధించడంతో ప్రభుత్వ నిర్ణయానికి తన వంతు మద్దతును అందించినట్లైంది.

**రూ.12 లక్షల వరకు మినహాయింపు మధ్య తరగతి**

## ప్రజలకు ఎంత వరకు ప్రయోజనం?

ఈ సమయంలో, వారిపై భారం పడింది ఐదేళ్లుగా పెరుగుతూ వచ్చిన వడ్డీ రేట్లు ఇప్పుడు తగ్గుముఖం పట్టబోతున్నాయి. 2019 ఫిబ్రవరిలో 6.25 శాతంగా ఉన్న వడ్డీ రేట్లు మెల్లిగా తగ్గుతూ 2020 మే నెల నాటికి 4 శాతానికి చేరాయి. ఈ రెండు దశాబ్దాల్లో ఇదే అత్యంత కనిష్ఠ వడ్డీ రేటు.అప్పటి నుంచి పెరుగుతూ వచ్చి 2023 ఫిబ్రవరి నాటికి 6.5 శాతానికి చేరి, అక్కడే ఉండిపోయాయి. ఈరోజు ఆర్బీఐ వడ్డీ రేట్లను మళ్లీ




పావు శాతం తగ్గించి 6.25 శాతానికి తీసుకొచ్చింది. దీంతో ఐదేళ్లుగా ఉపశమనం కోసం ఎదురుచూస్తున్న వాళ్లకు ఇది ఊరటనిచ్చింది.2020 మార్చి నుంచి 2022 జూన్ మధ్య బ్యాంకులు కూడా విపరీతమైన స్థాయిలో రుణాలను ఇచ్చాయి. వడ్డీ రేట్లు తక్కువగా ఉండడంతో జనం కూడా హౌసింగ్ లోన్లు తీసుకున్నారు. ఇక అప్పటి నుంచి పెరుగుతూ వచ్చిన రుణాలతో ఈ టైమ్‌లో ఇళ్లు కొన్నవాళ్లపై తీవ్రమైన భారం పడిందని నిస్సందేహంగా చెప్పొచ్చు.ఉదాహరణకు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో 2021 అక్టోబర్ - 2022 జూన్ మధ్యకాలంలో హౌసింగ్ లోన్ వడ్డీ రేటు 6.7 శాతంగా ఉండేది. ఆ తర్వాత పెరిగి ఇప్పుడు 9.2 శాతానికి చేరింది. నికరంగా 2.5 శాతం వడ్డీ రేట్ల పెంపుతో లోన్ తీసుకున్న వాళ్లపై తీవ్రమైన భారం పడింది.ఇరవై ఏళ్ల గరిష్ఠ టెన్యూర్ పెట్టుకున్న వాళ్లకు నెలనెలా రూ.5 వేల నుంచి రూ.6 వేల అదనపు భారం ఈఎంఐల రూపంలో పడింది.ఉదాహరణకు, రూ.50 లక్షల హౌసింగ్ లోన్‌ను 20 ఏళ్ల కాలపరిమితికి తీసుకుంటే.. వడ్డీ రేట్లు 7 నుంచి 9 శాతానికి పెరిగినప్పుడు ఎంత భారం పడిందో ఓ అంచనాగా ఇక్కడ చూడొచ్చు.

## హోమ్‌లోన్ వడ్డీ భారాన్ని తగ్గించుకోవడం ఎలా ?

## ఈఎంఐలు ఎంత తగ్గుతాయ్ ?

ఇప్పుడు హౌసింగ్ లోన్, పర్సనల్ లోన్ తీసుకున్న వాళ్లంతా ఆత్రుతగా ఎదురుచూసే అంశం తమ ఈఎంఐలపై పడే ప్రభావం.వడ్డీ రేటు తగ్గింది పావు శాతమే కదా అనుకోవచ్చు. కానీ, దీర్ఘ కాలంలో ఇది లక్షల రూపాయలను ఆదా చేస్తుంది. నెలవారీగా చూసుకుంటే రూ.600 నుంచి రూ.1200 వరకూ మాత్రమే తగ్గింది అనుకోవచ్చు. కానీ పదిహేనేళ్లు, ఇరవై ఏళ్ల కాలపరిమితి గల హౌసింగ్ లోన్ ఉన్నవాళ్లకు ఇది ఎంతో ప్రయోజనం కలిగించే అంశమే.20 ఏళ్ల పాటు చెల్లించే వడ్డీని కలిపి చూసుకుంటే ఆ ప్రభావం అర్థమవుతుంది.రూ.25 లక్షల గృహ రుణం తీసుకున్న వాళ్లకు సుమారు రూ.96 వేల వరకూ వాళ్ల టెన్యూర్‌లో కలిసొస్తుంది. అంటే, దాదాపు నాలుగైదు ఈఎంఐలు తగ్గినట్లే. (ఇవన్నీ ఫ్లోటింగ్ వడ్డీ రేటు ఆధారంగా చేసిన గణాంకాలు).

## వడ్డీ రేట్లు

ఆర్బీఐ నిర్ణయంతో హౌసింగ్ లోన్లతో పాటు పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్ ఈఎంఐలు కూడా తగ్గబోతున్నాయి.అయితే, ఆర్బీఐ వడ్డీ రేట్లను తగ్గించిన తర్వాత బ్యాంకులు కూడా తగ్గిస్తేనే ఈ ప్రభావం రుణగ్రహీతలపై ఉంటుంది. సాధారణంగా బ్యాంకులు రెపో రేటు ఆధారిత లోన్స్ ఇస్తుంటాయి కాబట్టి,



తప్పనిసరిగా వడ్డీ రేట్లు తగ్గుతాయి.ఉదాహరణకు, ఆర్బీఐ రెపో రేట్ 6.75 శాతానికి, వాళ్ల మార్జిన్స్ 2.5 నుంచి 3.5 శాతం వరకూ జత చేర్చుకుని అడ్జస్టబుల్ హోమ్ లోన్ రేట్లుగా బ్యాంకులు చెబుతుంటాయి. ఇది ఫ్లోటింగ్ రేట్స్ వ్యవహారం. ఫిక్స్‌డ్ రేటును తీసుకుంటే రెండు, మూడేళ్ల పాటు ఇప్పుడున్న రేటు ఉంటుంది. తర్వాత మళ్లీ రెపో రేట్ ఆధారమైన అడ్జస్టబుల్ రేటుకే మారిపోతుందని గమనించాలి.ఇప్పుడు వడ్డీ రేట్లు తగ్గే సైకిల్ మళ్లీ మొదలైంది. మరో పావు శాతం లేదా అర శాతం వరకూ వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. రియల్ ఎస్టేట్, ఆటోమొబైల్ రంగాలకు ఊతమివ్వాలంటే వడ్డీ రేట్లు తగ్గించక తప్పని స్థితి.ఒకవేళ వడ్డీ రేట్లు తగ్గిస్తే, ద్రవ్యోల్బణం కూడా అదే స్థాయిలో పెరుగుతుంది. అయితే, ప్రస్తుతానికి వృద్ధి విషయంలో మాత్రమే ప్రభుత్వం దృష్టి సారిస్తోంది కాబట్టి ఆర్బీఐ ఆరు నెలల నుంచి ఏడాది కాలంలో మరో అర శాతం వరకూ గరిష్ఠంగా వడ్డీ రేట్లను తగ్గించవచ్చు.

## ఇప్పటికే లోన్ తీసుకున్నవాళ్లు ఏం చేయొచ్చు?

నెలవారీగా చెల్లించే ఈఎంఐ భారాన్ని తగ్గించుకోకుండా లోన్ కాల పరిమితి తగ్గించుకోండి. దీనివల్ల రుణం త్వరగా తీరిపోతుంది. అధిక శాతం మంది రూ.25 లక్షల నుంచి రూ.75 లక్షల వరకూ గరిష్ఠంగా రుణం పొందినవాళ్లే ఉంటారు. అందుకే నెలవారీ ఈఎంఐలో వందలు మిగుల్చుకునే బదులు, కాల పరిమితిని తగ్గించుకుంటే ఎక్కువ ప్రయోజనం పొందొచ్చు.బ్యాంకులను సంప్రదించి ఎంసీఎల్ఆర్ సైకిల్ ఆధారంగానే రేట్లు తగ్గాయా? లేదా ఏదైనా మార్పులకు అవకాశం ఉందా అనేది తెలుసుకోండి. మీ సిబిల్ స్కోర్ బాగుంటే వడ్డీ మరింత తగ్గుతుందేమో అడగండి.ఇతర బ్యాంకులు, ఆర్థిక సంస్థలు మెరుగైన ఆఫర్ ఇస్తే లోన్ బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ చేసుకోవడంపై ఆలోచించండి. ఇదే సమయంలో ప్రాసెసింగ్ ఫీజు సహా ఇతర ఖర్చులపై అవగాహన పెంచుకోండి.

## లోన్ కోసం చూస్తున్న వాళ్లు ఏం చేయొచ్చు?

హౌసింగ్ లోన్ కోసం బ్యాంకులతో ఎంక్వైరీలు మొదలుపెట్టొచ్చు. వడ్డీ రేట్లు ఇంకా తగ్గే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ఫ్లోటింగ్ ఇంట్రస్ట్ రేట్‌తో లోన్ తీసుకోవడం మంచిది.

## ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కూడా వడ్డీ రేట్లు తగ్గుతాయ్

వడ్డీ రేట్లు తగ్గడం అంటే, మనం తీసుకునే రుణాలపై మాత్రమే కాదు, మనం చేసే డిపాజిట్లపై కూడా తగ్గుతాయని గమనించాలి. అందుకే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కూడా ఆర్బీఐ నిర్ణయం ప్రభావం చూపుతుంది. డిపాజిట్లపై కూడా వడ్డీ పావు నుంచి అరశాతం వరకూ తగ్గే అవకాశం ఉంది.ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయాలనుకునేవారు గరిష్ఠ వడ్డీ రేట్ల దగ్గర చేసి, వడ్డీ రేటును లాక్ చేసుకోవచ్చు. బ్యాంకులు ఏ రేటు దగ్గర డిపాజిట్ తీసుకుంటాయో దాన్ని టెన్యూర్ పూర్తయ్యేంతవరకూ కొనసాగించాల్సి ఉంటుంది.ఇన్వెస్ట్ చేసే ఆలోచన ఉన్న వాళ్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బాండ్లు, కార్పొరేట్ బాండ్ల వంటివి పరిశీలించొచ్చు. ఏ పెట్టుబడిలో ఎంత రిస్క్ ఉంది, ఎంత ప్రయోజనం ఉంది అనే అంశాలపై అవగాహన పెంచుకోవాలి. ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్ బ్యాంకేతర సంస్థల్లో డిపాజిట్లు పెట్టేముందు మరింత జాగ్రత్తగా చెక్ చేసుకోవాలి.

# రూ.12 లక్షల వరకు మినహాయింపు మధ్య తరగతి ప్రజలకు ఎంత వరకు ప్రయోజనం?

12 లక్షల వరకు వార్షిక ఆదాయంపై ఎలాంటి పన్ను ఉండబోదని ఆర్థిక మంత్రి ప్రకటించారు.

2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం ప్రకటించిన పన్ను నిబంధనల్లో మార్పులు మధ్య తరగతి ప్రజలకు కొంత ఊరట కల్పించాయని చెబుతున్నారు.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం తన బడ్జెట్ ప్రసంగంలో ఆదాయపు పన్ను కొత్త శ్లాబ్‌లను ప్రకటించారు.ఇందులో 12 లక్షల వరకు వార్షిక ఆదాయంపై ఎలాంటి పన్ను ఉండబోదని ఆర్థిక మంత్రి ప్రకటించారు. జీతభత్యాలకు ఈ పరిమితిని రూ.12 లక్షల 75 వేలకు పెంచుతున్నట్లు చెప్పారు.



### మధ్య తరగతికి ఎంత ప్రయోజనం?

భారతదేశంలో మధ్య తరగతి అంటే వార్షిక ఆదాయం రూ. 5లక్షలు- 30 లక్షల వరకు (2020-21 ధరల ఆధారంగా) ఉన్న వారని అర్థం.పీపుల్స్ రీసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ ప్రకారం.. ప్రస్తుతం (2025) దేశ జనాభాలో 40 శాతం మంది మధ్య తరగతిలో ఉన్నారు. 2016లో ఇది 26 శాతంగా ఉంది.భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం డిమాండ్ కొరతను ఎదుర్కొంటోంది. వస్తు, సేవలను ఎక్కువగా వినియోగించే మధ్యతరగతి వారి చేతిలో డబ్బులు లేకపోవడంతో కొనుగోలు శక్తి దెబ్బతిని, ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ తగ్గిపోయింది. వినియోగంలో తగ్గుదలతో కంపెనీలు ఉత్పత్తిని పెంచడం లేదు, కొత్త పెట్టుబడులు పెట్టడం లేదు. ఇది ఆర్థిక వృద్ధిపై ప్రభావం చూపుతోంది.2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వృద్ధి రేటు 6.4 శాతం. గత నాలుగేళ్లలో ఇది అతి తక్కువ వృద్ధి. ఆర్థిక సర్వే 6.3 నుంచి 6.8 శాతం వృద్ధిని అంచనా వేస్తోంది. దీనిని మందగమనానికి సంకేతంగా పరిగణిస్తున్నారు.2047 నాటికి 'అభివృద్ధి చెందిన భారతదేశం' (ఇది మోదీ ప్రభుత్వ లక్ష్యం) లక్ష్యాన్ని




చేరుకోవాలంటే కనీసం 8 శాతం నిరంతర వృద్ధి అవసరం.

### ఆర్థిక వ్యవస్థకు ఎలా ప్రయోజనం?

మధ్యతరగతికి మరింతగా ఆదాయపు పన్ను మినహాయింపు ఇస్తే డిమాండ్ పెరుగుతుందని, ఇది ఆర్థిక వ్యవస్థను మళ్లీ వేగంగా కదిలించేలా చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు.వినియోగదారులపై అధ్యయనం చేసే ఆర్థికవేత్త రాజేశ్ శుక్లా మాట్లాడుతూ.."దిగువ మధ్యతరగతి ప్రజలు ద్రవ్యోల్బణంతో సతమతమవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త పన్ను శ్లాబ్ ద్వారా ఆదాయపు పన్ను చెల్లింపుదారులు ఏటా రూ.70 నుంచి 80 వేలు పొందడం పెద్ద విషయం. ఈ డబ్బు వినియోగానికి బదులుగా పొదుపులోకి వెళ్లినా మంచి ప్రయోజనమే. ఎందుకంటే ఆ పొదుపు అంతిమంగా వినియోగాన్ని ప్రోత్సహిస్తుంది" అని అన్నారు."మధ్యతరగతి వారే వినియోగదారులు, ఉద్యోగులు, యజమానులు. డ్రైవర్లు, గృహ, ఇతర సహాయకుల సేవలనూ వారు తీసుకుంటారు. అందువల్ల, వారి చేతుల్లో ఆదా అయిన అదనపు డబ్బు ఈ సర్వీసులు అందించిన వారి దగ్గరికి వస్తుంది. తర్వాత ఈ డబ్బు మార్కెట్‌లోకి వస్తుంది. కాబట్టి, ఆదాయపు పన్నులో మరింత మినహాయింపు ఇచ్చే ప్రక్రియ మధ్యతరగతి, దేశ ఆర్థిక వ్యవస్థకు ఉపశమనం కలిగిస్తుంది" అని రాజేశ్ శుక్లా అన్నారు.అయితే మధ్యతరగతి ప్రజల జేబులకు ఉపశమనం కలిగించడం ద్వారా ఆర్థిక వ్యవస్థను పెంచే ప్రభుత్వ వ్యూహాన్ని కొందరు నిపుణులు విమర్శిస్తున్నారు.మధ్యతరగతి ప్రజలకు ప్రత్యక్ష పన్ను మినహాయింపు ఇవ్వడం కంటే పరోక్ష పన్ను రేట్లను తగ్గిస్తే డిమాండ్‌ను పెంచడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుందని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లో మాల్కం ఆదిశేషయ్య చైర్ ప్రొఫెసర్, ప్రముఖ ఆర్థికవేత్త అరుణ్ కుమార్ చెప్పారు.పేద వినియోగదారుడు కూడా పరోక్షంగా పన్ను చెల్లించాల్సి వస్తోందని ఆయన చెప్పారు. దేశంలో చాలా వస్తువులు, సేవలపై విధించే పరోక్ష పన్ను రేట్లు 28 శాతం వరకు ఉన్నాయన్నారు.అరుణ్ కుమార్ మాట్లాడుతూ "సుమారు 140 కోట్ల జనాభాలో 9.5 కోట్ల మంది మాత్రమే ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేస్తున్నారు. వారిలో 6 కోట్ల మంది జీరో రిటర్న్‌లు దాఖలు చేస్తున్నారు. కాబట్టి కేవలం 3.5 కోట్ల మందికి మాత్రమే పన్ను మినహాయింపు మార్కెట్లో డిమాండ్‌ను అంతగా పెంచదు." అని అన్నారు."దిల్లీలో మధ్యతరగతి వర్గానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు అధిక సంఖ్యలో నివసిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్నందున మధ్యతరగతి వర్గాలకు ఆదాయపు పన్ను రాయితీ కల్పించే దిశగా ప్రభుత్వం ఇలా చేసింది" అని అరుణ్ కుమార్ అభిప్రాయపడ్డారు.

### 'పరోక్ష పన్నులో ఉపశమనం ఇవ్వాలి'

దేశంలో జీఎస్టీ వసూళ్లు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అంటే పరోక్ష పన్నుల ద్వారా ప్రజల జేబుల నుంచి ప్రభుత్వానికి మరింత సొమ్ము చేరుకుంటోంది. 2023 డిసెంబర్‌తో పోలిస్తే 2024 డిసెంబర్‌లో 7.3 శాతం పెరిగి రూ.1.77 లక్షల కోట్లకు చేరుకుంది.జీఎస్టీ రూపంలో అధిక పరోక్ష పన్ను ప్రభావం సాధారణ వినియోగదారుల వినియోగ సామర్థ్యాన్ని తగ్గిస్తోందని నిపుణులు భావిస్తున్నారు. అంటే, పెరుగుతున్న ధరల కారణంగా వినియోగదారులు తక్కువ వస్తువులను కొనుగోలు చేస్తున్నారు.దేశంలో చాలా వినియోగ వస్తువులు, సేవలపై జీఎస్టీ రేటు 18 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఉంది. దీంతో ఈ వస్తువులు ఖరీదైనవిగా మారుతున్నాయి. నిత్యవసర వస్తువుల అమ్మకాలపై ప్రభావం పడుతోంది.ఆర్థిక వ్యవస్థలో ఉపాధి కల్పించే అవకాశం ఉన్న రంగాల్లో ప్రభుత్వం పెట్టుబడులను పెంచాలని అరుణ్ కుమార్ సూచిస్తున్నారు."వీటిలో గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్యం వంటి రంగాలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో గృహనిర్మాణం, మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి పెట్టుబడి పెట్టాలి. అప్పుడే ప్రజలకు డబ్బు అందుతుంది. సామాన్యుల చేతుల్లో ఆదా చేసిన ఈ డబ్బు మార్కెట్లోకి వచ్చి డిమాండ్‌ను పెంచుతుంది. ఆర్థిక వ్యవస్థ ఊపందుకుంటుంది. మధ్యతరగతికి ఉపశమనం ఇవ్వడం వల్ల సమస్య పరిష్కారం కాదు" అని అరుణ్ కుమార్ వివరించారు.



# ఒక్క రోజే బ్రేక్.. మళ్లీ పైకి లేచిన పసిడి!



దేశంలో బంగారం ధరలు మళ్లీ పెరుగుదల బాట పట్టాయి. క్రితం రోజున పెరుగుదలకు బ్రేకిచ్చిన పసిడి ధరలు నేడు స్వల్పంగా పెరిగాయి. బంగారం ధరలు ద్రవ్యోల్బణం, గ్లోబల్ ధరలలో మార్పు, సెంట్రల్ బ్యాంక్ గోల్డ్ రిజర్వ్, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, నగల మార్కెట్‌లతో సహా అనేక అంతర్జాతీయ కారకాలపై ఆధారపడి ఉంటాయి. నేటి బంగారం ధరలు ఏయే ప్రాంతాల్లో ఎలా ఉన్నాయనేది ఈ కథనంలో తెలుసుకుందాం.

### తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు వంటి ప్రాంతాల్లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 79,450, 24 క్యారెట్ల పసిడి రేటు రూ. 86,670 వద్ద ఉన్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.150, రూ.160 చొప్పున పెరిగాయి.

### ఇతర ప్రాంతాల్లో..

దేశ రాజధాని ఢిల్లీ ప్రాంతంలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల రేటు రూ.86,820 వద్ద, 22 క్యారెట్ల పసిడి ధర రూ.79,960 వద్ద ఉన్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.160, రూ.150 చొప్పున పెరిగాయి.చెన్నైలో బంగారం ధరల విషయానికి వస్తే.. ఇక్కడ 22 క్యారెట్ల పసిడి రేటు రూ. 79,450 వద్ద, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 86,670 వద్ద కొనసాగుతున్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.150, రూ.160 చొప్పున పెరిగాయి. బెంగళూరు, ముంబై ప్రాంతాల్లోనూ ఇవే ధరలు ఉన్నాయి.

### వెండి ధరలు

దేశవ్యాప్తంగా వెండి ధరల్లో నేడు ఎలాంటి కదలిక లేదు. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి కేజీ ధర రూ.1,07,000 వద్ద, ఢిల్లీలో రూ. 99,500 వద్ద నిలకడగా కొనసాగుతున్నాయి.

# ఎల్ఐసీకి మంచి లాభాలు.. ఎగిసిన రాబడి

బీమా రంగ పీఎస్‌యూ దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(%హా×జ%) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్ డిసెంబర్‌లో కన్సాలిడేటెడ్ నికర లాభం 17 శాతం ఎగసి రూ. 11,056 కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో రూ. 9,444 కోట్లు మాత్రమే ఆర్జించింది. అయితే నికర ప్రీమియం ఆదాయం రూ. 1,17,017 కోట్ల నుంచి రూ. 1,06,891 కోట్లకు క్షీణించింది.ఈ బాటలో మొత్తం ఆదాయం సైతం రూ. 2,12,447 కోట్ల నుంచి రూ. 2,01,994 కోట్లకు వెనకడుగు వేసింది. నిర్వహణా వ్యయాలు రూ. 18,194 కోట్ల నుంచి రూ. 14,416 కోట్లకు తగ్గాయి. నిర్వహణలోని ఆస్తులు(ఏయూఎం) 2024 డిసెంబర్‌కల్లా 10 శాతం బలపడి రూ. 54,77,651 కోట్లను తాకాయి. బీమా సఖి యోజన పథకంలో భాగంగా ఇప్పటివరకూ 1.25 లక్షల మంది మహిళలు రిజిస్టరైనట్లు ఎల్ఐసీ ఎండీ, సీఈవో సిద్ధార్థ మొహంతీ వెల్లడించారు. బీమా సఖిగా 70,000 మంది ఎంపికైనట్లు తెలియజేశారు. ఫలితాల నేపథ్యంలో ఎల్ఐసీ షేరు ఎన్ఎస్ఈలో 2 శాతం క్షీణించి రూ. 811 వద్ద ముగిసింది.

### ఫోర్టిస్ హెల్త్‌కేర్ లాభం జూమ్

దేశవ్యాప్తంగా ఆస్పత్రులు నిర్వహిస్తున్న ఫోర్టిస్ హెల్త్‌కేర్ డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఆకర్షణీయమైన పనితీరు చూపించింది. నికర లాభం క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చిచూసినప్పుడు 89 శాతం పెరిగి రూ.254 కోట్లకు చేరింది. క్రితం ఏడాది ఇదే కాలంలో లాభం రూ.134 కోట్లుగా ఉండడం గమనార్హం. బెంగళూరులోని రిచ్‌మండ్ రోడ్ హాస్పిటల్‌ను విక్రయించడం రూపంలో వచ్చిన రూ.23.5 కోట్లు కూడా లాభాల్లో కలసి ఉన్నట్టు సంస్థ తెలిపింది.ఆదాయం ఇదే కాలంలో రూ.1,680 కోట్ల నుంచి రూ.1,928 కోట్లకు చేరింది. వ్యయాలు సైతం రూ.1,515 కోట్ల నుంచి రూ.1,696 కోట్లకు పెరిగిపోయాయి. "క్యూ3లోనూ సానుకూల పనితీరును కొనసాగించాం. మా కన్సాలిడేటెడ్ ఆదాయంలో ఆస్పత్రుల వ్యాపారం 84 శాతం సమకూర్చింది"అని ఫోర్టిస్ హెల్త్‌కేర్ ఎండీ, సీఈవో అశుతోష్ రఘువంశీ తెలిపారు. ఆంకాలజీ, న్యూరోసైన్సెస్, కార్డియాక్ సైన్సెస్, గ్యాస్ట్రో ఎంటరాలజీ, ఆర్థోపెడిక్స్, రీనల్‌సైన్సెస్‌తో కూడిన స్పెషాలిటీ విభాగం నుంచే 62 శాతం ఆదాయం వచ్చినట్టు చెప్పారు. ఫలితాల నేపథ్యంలో ఎన్ఎస్ఈలో ఈ షేరు 0.8% నష్టపోయి రూ.646 వద్ద ముగిసింది.



## నాపై విష ప్రచారం చేస్తున్నారు..

# సింగర్ మంగ్లీ లేఖ

మంగ్లీ స్వయంగా రాసిన లేఖను సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా అది వైరల్ గా మారింది. నాపై విష ప్రచారం చేస్తున్నారంటూ సింగర్ మంగ్లీ సంచలన లేఖ రాసారు. గత వారం రోజులుగా తనపై జరుగుతున్న విష ప్రచారాన్నిచెప్పుకునేందుకు బహిరంగ లేఖ రాస్తున్నానని అన్నారు. తనను తన పాటను ఆదరించిన ప్రజలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపిన మంగ్లీ తనపై రాజకీయాలు రుద్ది తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన చెందారు. మంగ్లీ స్వయంగా రాసిన లేఖను సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా అది వైరల్ గా మారింది. ఆ లేఖ సారాంశం ఇలా ఉంది. శ్రీకాకుళంలో ప్రతి ఏటా జరిగే గొప్ప ఆధ్యాత్మిక వేడుకైన అరసవల్లి రథసప్తమి వేడుకల్లో నన్ను ఆహ్వానించినందుకు అదృష్టంగా భావిస్తున్నాను. ఈ మ్యూజికల్ ఈవెంట్ ఎంత పెద్ద సక్సెస్ అయ్యిందో మీ అందరికి తెలుసు. శ్రీకాకుళం ప్రజలు నాపై చూపిన అభిమానం ఈ జన్మలో మరువలేనిది. మరో జన్మంటూ ఉంటే ఈ సిక్కోలు గడ్డపై పుడతానని వేదికపైనే నా కృతజ్ఞత తెలుపుకున్నాను. ఈ ప్రోగ్రాంలో కేంద్రమంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడు, స్థానిక ఎమ్మెల్యే శ్రీ గొండు శంకర్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని లక్షలాది జనం ముందు నాతో పాటు నా టీంను సత్కరించి అభినందించారు. కార్యక్రమం అనంతరం తొలిసారిగా ప్రత్యక్ష దైవం శ్రీసూర్యభగవానుని ఆలయాన్ని దర్శించాలనుకున్న సందర్భంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కుటుంబం ఒక కళాకారిణిగా నన్ను వాళ్లతోపాటు ఆహ్వానించింది. ఇక్కడ మంత్రిగారు, ఎమ్మెల్యేగారి స్థానంలో ఎవరున్నా దైవ దర్శన భాగ్యం కల్పించేవారు. కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా ఆ కుటుంబం నన్ను ఒక ఆడబిడ్డగా ఆశీర్వదించారు. గొప్పమనసుతో కళాకారిణిగా నన్ను గౌరవించడం తప్పు అవుతుందా ? దేవుని కార్యక్రమానికి ఒక రాజకీయ పార్టీ ముద్రవేసి ఆరోపణలు చేయటం అన్యాయం కాదా? 2019 ఎన్నికలకు ముందు వైఎస్సార్సీపి కి చెందిన కొందరు లీడర్లు సంప్రదిస్తే పాటపాడాను. దాని తర్వాత రెండు నియోజకవర్గాల్లో క్యాంపెయిన్ చేశాను. అక్కడి స్థానిక నేతలు వ్యక్తిగతంగా తెలిసిన కారణంగా ప్రచారంలో పాల్గోనాల్సి వచ్చింది కాని ఇతర పార్టీలకు సంబంధించిన ఎవరినీ ఒక్క మాట అనలేదు, దూషించలేదు. నేను ఎక్కడా పార్టీ జెండా దరించలేదు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేదు. అప్పటి పరిస్థితుల్లో ఒక కళాకారిణిగా పాడాను. వైఎస్సార్సీపీ ఒక్కటే కాదు, బిజెపి, టీఆర్ఎస్ పార్టీలతో పాటు దాదాపు అన్ని పార్టీల లీడర్లకు పాటలు పాడాను అని మంగ్లీ తెలిపారు. కాని అప్పటికే నాపై రాజకీయ పార్టీ ముద్ర పడటంతో మిగతా పార్టీలకు చెందిన వాళ్లకు నా పాట దూరమయ్యింది. దీంతో చాలా అవకాశాలు కోల్పోయాను. అవమానాలు ఎదుర్కొన్నాను. ఈ కారణంగానే 2024 ఎన్నికలకు ముందు వైఎస్సార్సీపీతో పాటు అన్ని ప్రధాన పార్టీలు ప్రచారపాటలు పాడాలని కోరినా సున్నితంగా తిరస్కరించాను.నా పాట ప్రతీ ఇంట్లో పండగ పాట కావాలేకాని పార్టీల పాట కాకూడదని ఈ నిర్ణయం తీసుకున్నాను. రాజకీయాలకు అతీతంగా నన్ను అందరూ ఆదరించాలని, అభిమానించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. బంజారా జాతి నుండి వచ్చి కల్చరల్ పాటలు పాడతున్నసందర్భంలో రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన శ్రీ వేంకటేశ్వర సంగీత కళాశాలలో చదువుకున్నా అనే నేపథ్యంలో ఒక కళాకారిణీగా గుర్తించి ఎస్వీబీసీ ఛానల్ సలహాదారుగా నియమిస్తున్నట్లు ఛానల్ అధికారులు నన్ను సంప్రదించారు. నేను ఆ పదవి స్వీకరించాలా వద్దా అని చాలా రోజులు తర్జన భర్జన పడ్డాను. ఇది రాజకీయ పదవి కాదని, అప్పటికే చాలా మంది కళాకారులు సలహాదారులుగా చేశారని నా శ్రేయోభిలాషులు సూచించారు. పైగా మా ఇంటి ఇలవేల్పు శ్రీవారికి సన్నిధిలో ఎలాంటి అవకాశం వచ్చినా తిరస్కరించరాదనే ఉద్దేశంతో ఆ పదవిని కొనసాగించానే తప్ప ఎక్కడా బహిరంగంగా ఆ పదవి గురించి ప్రకటించుకోలేదు. నేను పాటను నమ్ముకునే వచ్చాను కాని పార్టీలను, పదవులను నమ్ముకొని రాలేదని వేడుకుంటున్నాను. నారా చంద్రబాబు నాయుడు నేను ఎక్కడా అనని మాటలను, ఆధారాలు లేకుండా వాస్తవాలు తెలీకుండా కొందరు కావాలనే రాజకీయ లబ్ది కోసం ఫేక్ న్యూస్ ను ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు గారికి నేను పాట పాడను అన్నది ముమ్మాటికి వాస్తవం కాదని ప్రమాణం చేసే చెబుతున్నాను. మొదట్లో వైఎస్సార్సిపికి పాడిన కారణంగానే కావచ్చు. 2019 ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీకి చెందిన ఎవరూ కూడ నన్ను సంప్రదించలేదు. దేశ రాజకీయ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం కలిగిన అంతపెద్ద మనిషిని నేను అంతమాట అన్నానని ప్రచారం చేయడం న్యాయమేనా ? 2019 ఎన్నికల్లోని విడియో క్లిప్పులతో రాజకీయపార్టీలకు ముడిపెట్టి నాపై విష ప్రచారం చేస్తున్నారు. ఒక గిరిజన కుటుంబం నుంచి వచ్చిన నాలాంటి బలహీనురాలిపై ఇలాంటి వ్యతిరేక ప్రచారం చేయటం చాలా బాధాకరం. నాకు ఎలాంటి రాజకీయ అభిమతాలు కాని, పక్షపాతాలు కాని లేవు, నేను ఏ పార్టీ ప్రచార కార్యకర్తను కాను. అందరు నాయకులపై నాకు గౌరవం ఉంది. ప్రతి ఒక్కరూ నాకు ఆదర్శనీయులు. నేను హాజరయ్యే కార్యక్రమాలు కేవలం కళాదృష్టిలోనే చూడమని వేడుకుంటున్నాను. ఒక కళాకారిణిగా నాకు నా పాటె అన్నింటికన్నా ముఖ్యం. కళకు, కళాకారులకు ఎల్లలులేవని, ఎటువంటి బేధభావాలూ ఉండవని నమ్ముతున్నాను. దయచేసి నా పాటకు రాజకీయ రంగు పులమెద్దని, ఏ రాజకీయ పార్టీలతో నాకు సంబంధంలేదని మరోసారి మీకు విన్నవించుకుంటున్నాను. మీ ఇంటి ఆడబిడ్డగా నన్ను నాపాటను ఇలాగే ఆదరిస్తారని, ఆశీర్వదిస్తారనికోరుకుంటూ.. మీ అందరి మంగ్లీ అని సుదీర్ఘ లేఖను రాసారు. తనను అనవసర రాజకీయాల్లోకి లాగొద్దని మంగ్లీ ఈ లేఖలో అభ్యర్థించారు. పార్టీల పరంగా బురద జల్లడాన్ని వ్యతిరేకించారు.

## స్పిరిట్ లో పాత్ర కోసం అప్లై చేసుకున్న మంచు విష్ణు

ఇంట్రెస్ట్ ఉన్న వాళ్లు రెండు నిమిషాల వీడియోతో పాటూ వారి ఫోటోలను మెయిల్ చేయాలని తెలిపారు. అయితే ఈ విషయంపై తాజాగా మంచు విష్ణు రెస్పాండ్ అయ్యాడు.



ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ సినిమా రానున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించిన క్యాస్టింగ్ కోసం చిత్ర యూనిట్ క్యాస్టింగ్ కాల్ ను అనౌన్స్ చేసింది. వయసుతో సంబంధం లేకుండా, పురుషులు స్త్రీలు అందరికీ ఈ అవకాశం కల్పిస్తున్నట్టు నిర్మాణ సంస్థ భద్రకాళి పిక్చర్స్ సోషల్ మీడియాలో ప్రకటించింది. ఇంట్రెస్ట్ ఉన్న వాళ్లు రెండు నిమిషాల వీడియోతో పాటూ వారి ఫోటోలను మెయిల్ చేయాలని తెలిపారు. అయితే ఈ విషయంపై తాజాగా మంచు విష్ణు రెస్పాండ్ అయ్యాడు. స్పిరిట్ క్యాస్టింగ్ కాల్ కు తాను కూడా అప్లై చేసుకున్నానని, వెయిట్ చేసి చూద్దాం ఏమవుతుందో అని ట్వీట్ చేశాడు విష్ణు. దీంతో విష్ణు చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుంది. మరి విష్ణు నిజంగానే స్పిరిట్ క్యాస్టింగ్ కోసం అప్లై చేశాడో లేక సరదాగా అలా పోస్ట్ చేశాడో తెలియదు కానీ దీనిపై నెటిజన్లు మాత్రం రకరకాలుగా రియాక్ట్ అవుతున్నారు. కొంతమంది విష్ణుకు ఈ విషయంలో ఆల్ ది బెస్ట్ చెప్తుంటే మరికొందరు మాత్రం నీ అప్లికేషన్ తప్పకుండా రిజెక్ట్ అవుతుందిలే అని ఎప్పటిలానే విష్ణు ని ట్రోల్ చేస్తున్నారు. అయితే మంచు ఫ్యామిలీతో ప్రభాస్ కు ఎంతో అనుబంధమున్న విషయం తెలిసిందే. విష్ణు తండ్రి మోహన్ బాబుతో పాన్ ఇండియా స్టార్ కు మంచి బాండింగ్ ఉంది. ప్రభాస్, మోహన్ బాబు చాలా సన్నిహితంగా ఉంటారనే విషయం ఇండస్ట్రీలో అందరికీ తెలుసు. ప్రభాస్ నటించిన బుజ్జిగాడు సినిమాలో మోహన్ బాబు కీలక పాత్ర కూడా చేశాడు. ఇక ఇప్పుడు తాజాగా మోహన్ బాబు నిర్మిస్తున్న కన్నప్ప సినిమాలో ప్రభాస్ ఏకంగా గెస్ట్ రోల్ చేస్తున్నాడు. విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ రుద్ర అనే పాత్రలో కనిపించనున్నాడు. అంతేకాదు, ఈ సినిమా కోసం ప్రభాస్ ఒక్క రూపాయి కూడా రెమ్యూనరేషన్ తీసుకోలేదని స్వయంగా విష్ణునే వెల్లడించాడు. కన్నప్పలో ప్రభాస్ నటించాడు కాబట్టి స్పిరిట్ లో విష్ణుకు ఏదైనా పాత్ర ఇస్తారేమో అని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

## హాలీవుడ్ సినిమాతో మనోళ్ళ రికార్డ్



సాధారణంగా రీ-రిలీజ్ సినిమాలకు మంచి ఆదరణ ఉండే తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్‌స్టెల్లార్ కు వచ్చిన స్థాయి మాత్రం వేరే లెవెల్. ప్రసాద్ ఐమ్యాక్స్‌లో రీ రిలీజ్ లోనే ఓ రికార్డు బద్దలైంది. కానీ, ఆ రికార్డు ఒక తెలుగు సినిమాకు సంబంధించినది కాదు. మనం ఎప్పుడూ ఊహించని విధంగా, ఈ అరుదైన ఘనతను సాధించింది హాలీవుడ్ లెజెండరీ డైరెక్టర్ క్రిస్టఫర్ నోలన్ మాస్టర్‌పీస్ ఇంటర్‌స్టెల్లార్. స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ నేపథ్యంలో రూపొందిన ఈ మూవీ 10 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా రీరిలీజ్ లో వచ్చింది. అద్భుతమైన విజువల్స్, కంటెంట్ ఉన్న కథనంతో ఆకట్టుకున్న ఈ సినిమా తెలుగు ప్రేక్షకుల నుంచి ఊహించని స్థాయిలో రెస్పాన్స్ అందుకుంది. సాధారణంగా రీ-రిలీజ్ సినిమాలకు మంచి ఆదరణ ఉండే తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్‌స్టెల్లార్ కు వచ్చిన స్థాయి మాత్రం వేరే లెవెల్. ప్రత్యేకంగా హైదరాబాద్‌లో అయితే సీన్ మొత్తం మారిపోయింది. ప్రసాద్ మల్టీప్లెక్స్‌లో ఈ సినిమా రికార్డు స్థాయిలో ప్రదర్శించబడింది. ఈ థియేటర్ మన తెలుగు సినిమాలకు, బిగ్ బడ్జెట్ హాలీవుడ్ సినిమాలకు హబ్‌గా నిలుస్తోంది. అయితే, ఇంతవరకు ఎవరూ ఊహించని విధంగా, ప్రసాద్ మల్టీప్లెక్స్ రీ-రిలీజ్ లో ఓ అన్‌బ్రేకబుల్ రికార్డు క్రియేట్ చేసింది ఇంటర్‌స్టెల్లార్. కథ ఈ సినిమా ప్రసాద్ ఐమ్యాక్స్‌లో మొత్తం 50 షోలకు ప్లాన్ చేశారు. కానీ ఆశించిన దానికంటే రెస్పాన్స్ విపరీతంగా రావడంతో 99.9% ఆక్యుపెన్సీతో అన్ని షోలు హౌస్‌ఫుల్ అయ్యాయి. ఆరు రోజుల కలెక్షన్ల లెక్క ప్రకారం, మొత్తం 25,242 టిక్కెట్లు అమ్ముడుపోయాయి. గ్రాస్ కలెక్షన్ ?74,46,390 రూపాయలకు చేరుకుంది. ఇప్పటివరకు ఎలాంటి రీ-రిలీజ్ లో ఇటువంటి ఫీట్ సాధించలేదు. సాధారణంగా ఒక తెలుగు సినిమా కంటే ఎక్కువ కలెక్షన్లు ఓ హాలీవుడ్ సినిమా రీ-రిలీజ్ లో రాబట్టడం అనేది మామూలు విషయం కాదు. తెలుగు ప్రేక్షకులు సినిమా పట్ల చూపించే ప్రేమ మరోసారి ప్రపంచానికి తెలిసింది. మనం ఎంతగా తమ పరిశ్రమను ప్రేమిస్తున్నామో, అంతే స్థాయిలో గుడ్ సినిమాను ప్రోత్సహించేందుకు వెనకాడం లేదని నిరూపించామని చెప్పొచ్చు. తెలుగు సినిమాల్లోనూ రీ-రిలీజ్ కలెక్షన్ల విషయంలో మంచి ట్రెండ్ ఉంది. ఖిల్లీ, ఆరెంజ్, ఖుషి వంటి సినిమాలు రీ-రిలీజ్ లో మంచి వసూళ్లు సాధించాయి. అయితే, ఇంటర్‌స్టెల్లార్ సాధించిన రికార్డును బద్దలు కొట్టే సినిమా మన ఇండస్ట్రీలో ఎప్పుడొస్తుందో చూడాలి. ఇంతకీ, ఈ రికార్డు ఎవరిదో కాదు, మన తెలుగు ప్రేక్షకులదే. హాలీవుడ్ సినిమా అయినా మనం దానికి చూపించిన ఆదరణకే ఇంతటి రికార్డు సాధ్యమైంది. రాబోయే రోజుల్లో మరో సినిమా ఈ రికార్డు బద్దలు కొడుతుందా? లేక ఇంటర్‌స్టెల్లార్ కొనసాగిస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది.

## ఆ అలవాటుందన్న సంయుక్త

తాజాగా సంయుక్త ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. టాలీవుడ్ ఆడియన్స్ కు సంయుక్తా మీనన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తెలుగుతో పాటూ తమిళ, మలయాళ సినిమాతో కూడా సౌత్ లో మంచి నటిగా గుర్తింపు తెచ్చుకున్న సంయుక్త భీమ్లా నాయక్ సినిమాతో అందరి దృష్టిని అలరించింది. సాగర్ కే చంద్ర దర్శకత్వంలో తెలుగు ఆడియన్స్ కు పరిచయమైన ఈ భామ ప్రేక్షకుల గుండెల్లో చోటు దక్కించుకుంది. విరూపాక్ష సినిమాలో తన నటనతో అందరినీ ఆకట్టుకోవడంతో పాటూ మంచి నటిగా కూడా పేరు తెచ్చుకుంది సంయుక్త. అమ్మడు ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు సోషల్ మీడియాలో తన ఫోటోలను, అప్డేట్స్ ను షేర్ చేస్తూ ఫ్యాన్స్ కు టచ్ లోనే ఉంటుంది. సంయుక్తకి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగే ఉంది. తాజాగా సంయుక్త ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సంయుక్త తన లైఫ్ స్టైల్ గురించి చెప్పే క్రమంలో కొన్ని సంచలన కామెంట్స్ చేసింది. తనకు ఆల్కహాల్ సేవించే అలవాటుందని, కానీ అదే పనిగా తాగనని, ఎప్పుడైనా స్ట్రెస్ ఎక్కువైనప్పుడు మాత్రమే కొంచెం తీసుకుంటానని ఎలాంటి మొహమాటాలు లేకుండా చెప్పింది. మామూలుగా హీరోయిన్లకు ఇలాంటి అలవాట్లున్నా ఎవరూ బయటకు చెప్పుకోవడానికి ఇష్టపడరు. కానీ సంయుక్త మాత్రం ఎలాంటి సంకోచం లేకుండా ముక్కు సూటిగా చెప్పేసింది. ఉన్నది ఉన్నట్టుగా చెప్పి తన ఫ్యాన్స్ ను ఆశ్చర్యపరిచిన సంయుక్త కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక సినిమాల విషయానికొస్తే భీమ్లా నాయక్ మూవీతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన సంయుక్త మీనన్ ఆ తర్వాత కళ్యాణ్ రామ్ సరసన బింబిసారలో నటించింది. తర్వాత సాయి ధరమ్ తేజ్ సరసన విరూపాక్ష సినిమా చేసి హ్యాట్రిక్ హిట్లు అందుకుంది. తమిళంలో ధనుష్ సరసన చేసిన సార్ సినిమా బ్లాక్ బస్టర్ అవడంతో అమ్మడు సక్సెస్‌ఫుల్ హీరోయిన్ గా పేరు తెచ్చుకుంది. ప్రస్తుతం బింబిసార2, స్వయంభు, అఖండ2 సినిమాలతో బిజీగా ఉంది సంయుక్త మీనన్.





## కంఫర్ట్ జోన్ నుంచి బయటకు రండి: రకుల్

ఒకప్పుడు టాలీవుడ్ లో అగ్ర హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన రకుల్ ప్రీత్ సింగ్ స్టార్ హీరోలందరితో కలిసి సినిమాలు చేసింది. కానీ గత కొంత కాలంగా రకుల్ కు ఆశించిన స్థాయిలో సినిమాలు రావడం లేదు. అమ్మడు చివరిగా ఇండియన్2 సినిమాతో ఆడియన్స్ ముందుకు వచ్చింది. కానీ ఆ సినిమాలో పెద్దగా గుర్తింపు లేని పాత్ర చేసిన రకుల్ ఇప్పుడు తన భర్త నిర్మాణంలో బాలీవుడ్ లో ఓ సినిమా చేస్తోంది.ప్రస్తుతం రకుల్ తన ఫోకస్ మొత్తం బాలీవుడ్ పైనే పెట్టింది. అమ్మడు ఇప్పుడు అజయ్ దేవగన్, మాధవన్ తో కలిసి దే దే ప్యార్ దే2 సినిమాలో నటిస్తోంది. దీంతో పాటూ తమిళంలో కమల్ హాసన్ హీరోగా తెరకెక్కనున్న ఇండియన్3 లో కూడా నటించనుంది. రకుల్ కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గానే ఉంటుంది.తన సినిమాలకు సంబంధించిన అప్డేట్స్ తో పాటూ, వ్యక్తిగత అభిప్రాయాలను కూడా రకుల్ తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఉంటుంది. అందులో భాగంగానే రకుల్ తాజాగా తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ చేసింది. అందులో అలవాటైన పనుల నుంచి, ప్రాంతాల నుంచి బయటకు రమ్మని, కంఫర్ట్ గా ఉన్న ప్లేసే మీకెప్పుడూ శత్రువుగా మారుతుందని రాసి ఉన్న కోట్ ను పోస్ట్ చేసింది.ప్రజలు సోమరితనంగా మారడానికి కారణం ఎప్పుడూ ఒకే ప్లేస్ లో ఉండటమని, దాని వల్ల సౌకర్యం ఎక్కువ అవుతుందని, ఎవరూ ఒక వర్క్ నుంచి మరో వర్క్ కు మారడం లేదని, రెగ్యులర్ గా అలవాటైన పనినే చేస్తున్నారని, వీటన్నింటినీ అలవాటు పడి ఏదైనా కావాలనుకున్నప్పుడు కూడా రేపు చూద్దాంలే అనుకుంటున్నారని, ఈ కారణాల చేతే చాలా మంది ఎదగడం లేదని రకుల్ షేర్ చేసిన కోటేషన్ లో ఉంది.ఎవరైనా సరే జీవితంలో పైకి ఎదగాలంటే కఠినమైన విషయాల గురించి ఆలోచించాలని, వాటిని ఆచరణలో పెట్టాలని అప్పుడే సక్సెస్ అందుకుంటామని, అలవాటైన ప్రాంతం అందంగా ఉన్నప్పటికీ అది జీవితంలో పైకి ఎదగనీయదని రాసి ఉన్న కొటేషన్ ను రకుల్ షేర్ చేసింది. ఇక రకుల్ తన గురించి చెప్తూ తాను చాలా స్ట్రాంగ్ అని, తనను తాను ఎక్కువగా ప్రేమించుకుంటానని, ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని కోరుకుంటాననని రకుల్ తెలిపింది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com